విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్
గుంటూరు, పల్నాడు

ఆదివారం 27 అక్టోబరు 2024 8 పేజీలు

స్వానిధి రుణాల పంపిణీలో

గుంటూరు కార్పొరేషన్‌కు

జాతీయ అవార్డు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : చిరు వ్యాపారులకు పీఎం స్వానిధి రుణాలు అందించడంలో గుంటూరు నగరపాలక సంస్థ జాతీయ స్థాయిలో అవార్డుకి ఎంపికైంది. నగరపాలక సంస్థ పరిధిలో 24,197 అప్లికేషన్‌లకు గాను బ్యాంక్‌ల ద్వారా 21,594 మంది చిరు వ్యాపారులకు రుణాలు అందించడం ద్వారా జీఎంసీ తొలి స్థానంలో నిలిచిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో -మిగతా 2 లో ...

విద్యుత్ చార్జీలను ఉపసంహరించాలి

విశాలాంధ్ర-విజయవాడ: ఎఫ్‌పీపీసీఏ చార్జీల పేరిట ప్రజలపై రూ. 6,072 కోట్ల భారాన్ని విధిస్తూ ఏపీ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ శుక్రవారం జారీ చేసిన ఉత్తర్వును వెంటనే ఉపసంహరించాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కటేశ్వరరావు డిమాండ్ చేశారు. విద్యుత్ ఛార్జీల భారాన్ని ఉపసంహరించాలని డిమాండ్ సీపీఐ నగర సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక లెనిన్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ తాము అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచమని, అవరమైతే ధరలు తగ్గిస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చారని చెప్పారు. ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు గడవక ముందే ప్రజలపై భారాలు వేయటానికి సిద్ధమైయిందని మండిపడ్డారు. ఇప్పటికే ధరల పెరుగుదల, మరోవైపున ఉపాధి సన్నగిల్లి ఆదాయాలు తగ్గడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై విద్యుత్ భారం మోపడం అమానుషం అన్నారు. ఏనాడో వాడిన కరెంటుకు ఏళ్లు గడిచిపోయాక అదనంగా చార్జీలు చెల్లించాలన్న ఈ ఎఫ్‌పీపీసీఏ (ట్రూఅప్) విధానం మోసపూరితమని మండిపడ్డారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలొగ్గి గత వైసీపీ ప్రభుత్వం విద్యుత్ చార్జీలు మోపాలని దుర్మార్గమైన ఆలోచన చేసిందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం వివిధ రకాలుగా ఆలోచన చేసిందన్నారు. ఆనాడు -మిగతా 2 లో ...

నేడు వ్య.కా.సం జనరల్ బాడీ సమావేశం

దుగ్గిరాలలోని బీపీ కళ్యాణమండపంలో ఈ నెల 27వ తేదీన ఉదయం 11 గంటలకు జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. లూధరన్ చర్చ్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 8

మత్తుపదార్థాలపై అవగాహన సదస్సులు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు బానిసలు అవడం బాధాకరమని, యువత డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉంచేందుకు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా అన్ని కళాశాలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. శనివారం స్థానిక భారతీయ విద్యా భవన్ బొమ్మిడాల శ్రీకృష్ణ మూర్తి ఆడిటోరియంలో కలెక్టర్ నాగలక్ష్మీ అధ్యక్షతన నిర్వహించిన రెడ్ క్రాస్ జిల్లా సర్వసభ్య సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ యూత్ రెడ్ క్రాస్ వింగ్స్ ఆధ్వర్యంలో కళాశాలలోని విద్యార్థులకు రక్త దానము, ప్రథమ చికిత్స శిక్షణ, డిజాస్టర్ మేనేజ్మెంట్ ట్రైనింగ్ వంటి వాటితో పాటు వారిలోని నైపుణ్యాన్ని వెలికి తీసే విధంగా స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్స్ ఏర్పాటు చేయాలని, చిన్న వయసులోనే మత్తుపదార్థాలకు అలవాటై వారి బంగారు భవిష్యత్తును పాడు చేసుకుంటున్నారని ఆవేదన వెలిబుచ్చారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అన్ని కళాశాలలో రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయాలని, రక్తదానం పట్ల ఉన్న అపోహలను తొలగించి రోగులకు ఎల్లవేళలా రక్త నిధులు అందుబాటులో ఉంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. జాతీయస్థాయిలో గుంటూరు జిల్లా రెడ్ క్రాస్‌ని -మిగతా 2 లో ...

'నైపుణ్య గణన'కు ఏర్పాట్లు

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : జిల్లాలో నైపుణ్య గణనకు పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని కృష్ణా జిల్లా కలెక్టర్ డికె.బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులు, సచివాలయ అధికారులతో కలెక్టరేట్‌లో శనివారం కలెక్టర్ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఎంపీడీఓలతో వీడియో కాన్ఫరెన్స్‌తో జిల్లాలో నిర్వహించే నైపుణ్య గణనపై చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నైపుణ్య గణన పైలెట్ ప్రాజెక్టుగా తొలుత మంగళగిరిలో నిర్వహించారని, ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నారని, నైపుణ్య గణనలో పనిచేసిన వారు మాస్టర్ ట్రైనర్‌గా జిల్లాలో మండల స్థాయిలో శిక్షణకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రతి ఇంటికి వెళ్లి డేటా సేకరించి వారి అర్హతను బట్టి శిక్షణ ఇస్తే వారికి ఉపాధి లభిస్తుందో వారికి ఆ విధంగా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఇందుకోసం మొబైల్ యాప్ డిజైన్ చేశారని, దీన్ని అనుసరించి డేటా సేకరించాల్సి ఉంటుందని, సేకరించిన డేటా విశ్లేషించి ఉపాధి శిక్షణ -మిగతా 2 లో ...

యువకెరటాలు... అబ్బురపరిచే విన్యాసాలు

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వేదికగా మూడు రోజుల నుంచి జరుగుతున్న అంతర్ కళాశాలల యువజన ఉత్సవాలు శనివారంతో ముగిశాయి. చివరి రోజు నిర్వహించిన ప్రదర్శనలో -మిగతా 2 లో ...

ఆక్రమణలు తొలిగేనా...?

హైకోర్టు ఆదేశాలు ఇచ్చినా అధికారుల సాచివేతధోరణి

నోటీసులు జారి చేసి చేతులు దులుపుకున్న అధికారులు

విశాలాంధ్ర-కూచిపూడి : దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డు కుంటాడనే నానుడి ఎప్పుడు పుట్టిందో తెలియదు గానీ కూచిపూడికి నూటికి నూరుపాళ్ళు వర్తిస్తుంది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు కూచిపూడిలోని బస్టాండ్ (పసుమర్తి వారి ధర్మ చెరువు) చుట్టూ ఉన్న ఆక్రమణలు తొలగించాలని పంచాయతీకి ఆదేశాలు జారీ చేసినా నోటీసులతోనే కాలం గడిపేస్తున్నారు. నోటీసులు ఇచ్చిన అనంతరం ఆక్రమణదారులు గడువు కోసం కోరటం స్టే తెచ్చుకోవడం పరిపాటిగా మారింది. ఈ విధంగా జరుగుతున్న సంఘటనలకు గ్రామంలోనే కాకుండా -మిగతా 2 లో ...

తూము శాంతమ్మకు ఘననివాళి

విశాలాంధ్ర-తిరువూరు : భారత కమ్యూనిస్టు పార్టీ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ తూము కృష్ణయ్య తల్లి తూము శాంతమ్మ(95) స్వగ్రామమైన,పెద్దవరం గ్రామంలో మృతి చెందారు. శనివారం ఇంటి వద్దకు చేరుకొని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా దోనేపూడి శంకర్ ఆమె మృతదేహంపై అరుణపతాకం కప్పి పూలమాలవేసి నివాళులర్పించారు. సీపీఐ సీనియర్ నాయకులు పసుపులేటి వెంకయ్య, దళిత హక్కు సంఘాల రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి బుట్టి రాయప్ప, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరి వెంకటేశ్వరరావు, నియోజవర్గ కార్యదర్శి షేక్ నాగులమీరా, తిరువూరు మండల కార్యదర్శి నృసింహాద్రి వనమాలి, విస్సన్నపేట మండల కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు, ఎన్టీఆర్ జిల్లా కౌలు రైతుల సంఘ సెక్రెటరీ మేకల డేవిడ్, గంపలగూడెం మండల కార్యదర్శి ఉన్నం సాంబశివరావు, పట్టణ కార్యదర్శి మాలపాటి ఉదయ్, ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కే నాగుల్ మీరా (కార్పెంటర్), ఏఐవైఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సుభాని, సీపీఐ నాయకులు దాడి ఆదినారాయణ, బాణాల అశోక్, ఎస్కే మస్తాన్, పాలకుర్తి సునీల్, మల్లెం గురుబ్రహ్మం, ఎస్కే యాకోబు, అయినల

ముత్తయ్య, మాదాసు ప్రసాద్, గువ్వల వెంకటేశ్వరరావు, పైడిమల్లి రవి, శ్రీరంగాపురం వెంకటేశ్వరరావు, పైడిమల్లి కస్తూరి, పెద్దవరం గ్రామ సర్పంచ్ గద్దె అప్పారావు, ఎర్రమడు ఎంపీటీసీ గద్దె రాధాకృష్ణ, టీడీపీ నాయకులు తాళ్లూరు వెంకటేశ్వరరావు, గద్దె చిన్నకృష్ణయ్య, కోలా ఎంకన్న, తేనె పుల్లయ్య, బుసీ శ్రీనివాసరావు, చింతల కృష్ణారావు, నన్నపనేని కృష్ణయ్య, తదితర ప్రజా నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు.

(మొదటి పేజీ తరువాయి)

విద్యుత్ చార్జీలను ఉపసంహరించాలి

విద్యుత్ భారాలను కమ్యూనిస్టు పార్టీ, తెలుగుదేశం, ఇతర వామపక్షాలు వ్యతిరేకించాయని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం 2022-23లో వాడిన కరెంటుకు ఈ నవంబర్ నెలనుండి 2026 జనవరి వరకు కొన్ని నెలల్లో యూనిట్‌కు దాదాపు 83 పైసల వరకూ అదనంగా చెల్లించాలని చెప్పటం దారుణం అన్నారు. ప్రజలపై వేసిన ట్రూఅప్ చార్జీల భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి లంకా దుర్గారావు, రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు. కార్యదర్శివర్గ సభ్యులు తాడి పైడియ్య, కేవీ.భాస్కర రావు, పంచదార్ల దుర్గాంబ, కొట్టు రమణ రావు,కార్యదర్శి వర్గ సభ్యులు డీవీ. రమణ బాబు,సంగుల పేరయ్య, కోడాలి ఆనందరావు,తూనం వీరయ్య, దోనేపూడి సిరిబాబు, కంచర్ల నాగేశ్వరావు,సింగరాజు సాంబ శివ రావు, ఓర్సు భారతి, సితారావమ్మ, నగర నాయకులుపడాల కనకారావు, కొండపల్లి కృష్ణ, కరోతి వెంకటేశ్వరరావు, పమిడి కత్తుల రాము, ఆకుల ఏసు, చింతాడ పార్వతి, బంకా ఝాన్సీ లక్ష్మి, కొండేటి శ్రీనివాసరావు, దుర్గాసి రమణమ్మ, పత్తి పాటు రాజు, తిప్పా బత్తుల వెంకటేశ్వర్‌రావు, ఎస్కే బాషా, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఎం. సాయి కుమార్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

స్వానిధి రుణాల పంపిణీలో గుంటూరు కార్పొరేషన్‌కు జాతీయ అవార్డు

తెలిపారు. చిరు వ్యాపారులకు రుణాలు అందించి అండగా నిల్చిన మెప్మా సిబ్బందికి కమిషనర్ అభినందనలు తెలిపారు. పీఎం స్వానిధి పథకంలో వీధి వ్యాపారులకు బ్యాంక్‌ల ద్వారా రుణాలు అందించే కార్యక్రమంలో భాగంగా గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో దేశంలోనే అధిక సంఖ్యలో రుణాలు అందించడం ద్వారా వారికి ఆర్థికంగా అండగా నిలిచారన్నారు. తద్వారా రుణాలు అందించడంలో జాతీయ స్థాయిలో రాష్ట్రంలోని కార్పొరేషన్లలో మొదటి స్థానంలో జీఎంసీ నిలిచిందని, ఇందుకు కృషి చేసిన ప్రతిఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ స్థానంలో నిలిచినం దుకు ఈ నెల 29న విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగే అభినందన కార్యక్రమంలో జీఎంసీ అవార్డ్‌ను అందుకోనున్నదని వెల్లడించారు.

యువకెరటాలు... అబ్బురపరిచే విన్యాసాలు

ఫోక్ డాన్స్ ట్రైబల్ డాన్స్‌లో విద్యార్థులు చేసిన డాన్సులు అలరించాయి. విచిత్ర వేషధారణలతో ఇచ్చిన ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి అభినందనలు అంది పుచ్చుకున్నాయి. స్కిట్‌కు తగ్గినట్టుగా వేషధారణ వేషధారణకు తగినట్టుగా హావభావాలు తగినట్లుగా ప్రదర్శనలు ఉన్నాయి. పాఠ్యపుస్తకాలను వదిలి మూడు రోజులు చేసిన సందడి అంతా ఇంతా కాదు. ప్రదర్శన చేసేవారు కొందరైతే వారిని ఉత్సాహపరిచేందుకు ప్రేక్షకుల రూపంలో సహచర విద్యా ర్థులు చేస్తున్న సందడి మరింత ఊపునందించేలా యువజన దినోత్సవాలు జరిగాయి. రంగోలి స్పాట్ ఫోటోగ్రఫీ కార్ట్ బోనింగ్‌లలో ప్రదర్శనలు ఇచ్చారు. పోటీలను ఆహ్లాదకర వాతావరణంలో విశాలమైన క్రీడా ప్రాంగణంలో నిర్వహించిన కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎస్.మురళీమోహన్‌కు ఆయా కళాశాలల యాజమాన్యాలు ధన్యవాదాలు తెలిపాయి. మూడు రోజులు ఎటువంటి ఇబ్బం దులు లేకుండా విద్యార్థులకు కల్పించిన వసతులు సౌకర్యాలు పట్ల వారు సంతోషం వ్యక్తం చేసి యూనివర్సిటీ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.

ఆక్రమణలచెర తొలిగేనా....?

పరిసర గ్రామాలలో అనుమానాలకు తావిస్తోంది. అయితే దీనికి సెంటర్‌లో అప్పటి పసుమర్తి వారి ధర్మ చెరువుచుట్టు దరిదాపు 42 మంది ఎప్పటినుంచో ఆక్రమించుకోవడంతో వాటిని తొలగించడానికి ఉన్నత న్యాయస్థానం (హైకోర్ట్) ఆదేశాలు జారీ చేసి 8 నెలలు దాటుతున్నా సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్న రీతిలో కొనసాగుతోంది. ఇకనైనా నాయకులు, అధికారులు ఆక్రమణలపై దృష్టిసారించి, వెంటనే ఆక్రమణలు తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

మత్తుపదార్థాలపై అవగాహన సదస్సులు

అగ్రస్థానంలో ఉంచేందుకు రెడ్ క్రాస్ గౌరవాధ్యక్షురాలుగా తన సహాయ సహకారాలను అందిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేస్తున్న వివిధ కళాశాలలు, వివిధ పరిశ్రమల వారికి అవార్డ్స్ అందజేశారు. వంద సార్లు రక్తదానం చేసిన ఉమామహేశ్వర రావును, విజయవాడ వరదలలో సేవలందించిన బెస్ట్ వాలంటీర్ ఖాజా శ్రీహరి, ఉచిత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించిన డా.పావని ప్రియాంక లను సత్కరించి మెమెంటో, ప్రశంసా పత్రాలు అందించేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఏ.రవి శ్రీనివాస్, కార్యదర్శి రఘు స్వర్ణ, సభ్యులు మట్టుపల్లి మోహన్, థామస్ సెబాస్టియన్, డా.రమణ యశస్వి, డా.రాఘవ రావు తదితరులు పాల్గొన్నారు.

'నైపుణ్య గణన'కు ఏర్పాట్లు

కార్యక్రమాలు చేస్తారని అన్నారు. జాయింట్ కలెక్టర్ ఈ కార్యక్రమ అమలుకు నోడల్ అధికారిగా ఉంటారని, సీరియస్‌గా ఈ కార్యక్రమాన్ని తీసుకోవాలి అని, పటిష్టంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ నరేష్ కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ రవికాంత్ పాల్గొన్నారు.

ప్రశాంత్ కుటుంబానికి రూ.25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలి : ఏఐటీయూసీ

విశాలాంధ్ర-విజయవాడ: విధి నిర్వహణలో ఉండగా రోడ్డు ప్రమాదంలో మరణించిన మున్సిపల్ కార్మికుడు ధారా ప్రశాంత్ కుటుంబానికి 25 లక్షలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) నగర ప్రధాన కార్యదర్శి బుద్దె రాజా డిమాండ్ చేశారు. శనివారం చనుమోలు వెంకట్రావు ఫ్లైఓవర్ మిల్క్ ప్రాజెక్టు ఏరియాలో పారిశుధ్య పనులు నిర్వహిస్తున్న ఆప్కాస్ కాంటాక్ట్ కార్మికుడు దారా ప్రశాంత్‌ని వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో మరణించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో మున్సిపల్ కార్మికులు వరుసపెట్టి మరణించడం బాధాకరం అన్నారు. ముఖ్యమైన ఫ్లై ఓవర్లు ప్రధానమైన రోడ్లపై విధులు నిర్వహిస్తున్న కార్మికులకి మున్సిపల్ శాఖ అధికారులు సరైన రక్షణ ఏర్పాట్లు చేయకపోవడం శోచనీయం అన్నారు. ఈ నెలలోనే ఒక మహిళ మరణించారని ముగ్గురు వర్కర్లు గాయపడ్డారని, వారి కుటుంబానికి 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.

సీపీఐ సానుభూతిపరుడు యాఖుబ్ మృతి

విశాలాంధ్ర-విజయవాడ: కమ్యూనిస్టు పార్టీ సానుభూతి పరుడు ఎండీ యాఖుబ్ అలియాస్ బాబ్జీ (75) శనివారం మృతి చెందారు. భార్య, నాలుగురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. యాఖుబ్ మరణ వార్త తెలిసిన వెంటనే సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, నగర కార్యవర్గ సభ్యులు డీవీ రమణ బాబు , నగర ప్రజానాట్యమండలి అధ్యక్షులు ఎస్కే నజీర్, డివిజన్ నాయకులు సోమేశ్వరరావు, యూనిట్ కార్యదర్శి అమీర్, అల్లాబక్షు, ప్రభుదాస్, ఆర్. యాకూబ్, వెంకటేశ్వరరావు, అలియాస్ గోల్డ్‌మెన్ తదితరులు యాఖుబ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ యాఖుబ్ 1985లో పార్టీ సభ్యత్వం పొంది 35 సంవత్సరాలుగా పార్టీ సభ్యుడుగా కొనసాగారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన అనేక కార్యక్రమాలు పాల్గొని అలీనగర్ ప్రాంతంలో పార్టీ అభ్యున్నతికి అహర్నిశలు శ్రమించారని చెప్పారు. ఆయన తండ్రి షేక్ మౌలాలి విజయవాడ మున్సిపాలిటీ ఉన్నప్పుడు ఈ ప్రాంతంలో డివిజన్ పార్టీ కార్యదర్శిగా పనిచేశారని వారి అడుగుజాడల్లోనే యాకుబ్ నడిచారని కొనియాడారు. కుటుంబం యావత్తు కమ్యూనిస్టు పార్టీకి అంకితభావంతో పనిచేసిందని, అటువంటి కుటుంబంలో పెద్దదిక్కుగా ఉన్న యాఖుబ్ మరణించటం బాధకరం అన్నారు. గత నాలుగు సంవత్సరాల పార్టీ సానుభూతిపరులుగా కొనసాగుతున్నారని తెలిపారు. యాఖుబ్ కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న మద్దుకూరి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం క్యాంపు కార్యాలయం లో నాయకులతో కలసి టిడిపి పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. రిటైర్డ్ కెమిస్ట్రీ లెక్చరర్ మద్దుకూరి విజయ్‌కుమార్ ఆయన సతీమణి రిటైర్డ్ కాలేజ్ ప్రిన్సిపల్ మద్దుకూరి

స్వర్ణకుమారి చెరో రూ.లక్ష రాష్ట్ర తెలుగుదేశం పార్టీకి చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని స్వీకరించారు. టీడీపీ అధికారంలోకి రావడంతో ప్రజాస్వామ్య పరిపాలన పరిడవిల్లుతుందని, పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణం శరవేగంగా చేపడుతున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు విజయ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిరుమామిళ్ల సూర్యం, ఆళ్ల గోపాల కృష్ణ, గుజ్జర్లపూడి బాబురావు, గూడవల్లి నరసయ్య, గొడ్డళ్ల చినరామారావు, దొంతు చిన్నా, జాస్తి వెంకటేశ్వరరావు, ఆరుమిల్ల కృష్ణారెడ్డి, జాస్తి శ్రీధర్, బోడపాటి రవికుమార్, మేడేపల్లి రమ, పలగాని బాలకృష్ణ, జూపల్లి సురేష్, కూచిపూడి సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా సాధికారత లక్ష్యంగా మెప్మా అర్బన్ మార్కెట్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా సాధికారత లక్ష్యంగా మెప్మా అర్బన్ మార్కెట్‌ను ఏర్పాటు చేసినట్లు నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. స్వయం సహాయక సంఘాల మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన అమ్మకాన్ని స్థానిక జింఖానా గ్రౌండ్స్ వద్ద గల అనుగ్రహ దేవిగుడి వద్ద, పటమట రైతు బజార్ వద్ద నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో శనివారం మెప్మా అర్బన్ మార్కెట్‌ను యూసీడీ విభాగం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ మెప్మా అర్బన్ మార్కెట్లో స్వయం సహాయక బృందం మహిళలందరూ తాము తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శించటమే కాకుండా ఉత్సాహభరితంగా అమ్మకాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యూసీడీ ఇంచార్జ్ పీవో మరియు అమృత్ పథకం జాయింట్ డైరెక్టర్, డాక్టర్లు, యూసీడీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆస్తిలో కుమార్తెలకు సమాన హక్కులేవీ?

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశంలో కుమారుల వలె కుమార్తెలకు కూడా కుటుంబ వారసత్వ ఆస్తిని పొందేందుకు సమాన హక్కులు ఉన్నప్పటికీ, వాస్తవానికి ఇది సత్య దూరంగానే ఉంటుందని, కేవలం ఏడు శాతం కుమార్తెలు మాత్రమే ఆ వారసత్వ హక్కులు పొందుతున్నారని సన్‌ఫీస్ట్ సర్వే వెల్లడించింది. విల్ ఆఫ్ చేంజ్ ప్రచారంతో చేసే కార్యక్రమంలో భాగంగా సన్‌ఫీస్ట్ మామ్స్ మ్యాజిక్ పరిశోధన నిర్వహించింది. ఐటీసీ లిమిటెడ్ ఫుడ్స్ డివిజన్ బిస్కెట్స్ అండ్ కేక్స్ క్లస్టర్ ఆఫీసర్ అలీ హారిస్ షేర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం 7% కుమార్తెలు మాత్రమే వీలునామా ద్వారా సమాన వారసత్వాన్ని పొందుతున్నారని తమ అధ్యయనములో తేలిందన్నారు. "భారతదేశంలో చాలా మంది తల్లులు తమ వారసత్వ ఆస్తి దగ్గరకు వచ్చేసరికి తమ తల్లిదండ్రుల నుంచి అన్యాయమైన ప్రవర్తనను వారు ఎదుర్కొన్నా రన్నారు. తమ కుమార్తెల కోసం వారు తమ స్వంత కుటుంబాలలో ఇప్పుడు నిజంగా మార్పును ప్రేరేపించగలరని, 'విల్ ఆఫ్ చేంజ్' ప్రచారం ద్వారా, కుమార్తెలకు సమాన వారసత్వ హక్కులను నిర్ధారించడానికి మార్పును తీసుకురావటానికి తల్లులను ప్రేరేపించగలమని మేము ఆశిస్తున్నాం." అని అన్నారు.

ఏపీ డ్రోన్ విజన్‌లో కీలక పాత్ర పోషిస్తున్న ఐటి టెక్ వరల్డ్ ఏవిగేషన్

విశాలాంధ్ర-విజయవాడ: డ్రోన్ టెక్నాలజీ రంగంలో అగ్రగామిగా ఉన్న ఐటి టెక్ వరల్డ్ ఏవిగేషన్ సంస్థ ఆంధ్రప్రదేశ్ డ్రోన్ పాలసీ లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన సంస్థల్లో స్థానం సంపాదించింది. తమ ఐటి టెక్ వరల్డ్ ఏవిగేషన్ షార్ట్‌లిస్ట్ చేయబడినందుకు గర్వంగా ఉందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. పరిశ్రమలో ప్రముఖంగా ఐటి టెక్ వరల్డ్ ఏవిగేషన్ సంస్థ అమరావతి డ్రోన్ సమ్మిట్‌లో దాని నైపుణ్యం మరియు వినూత్న పరిష్కారాలను తెరపైకి తెస్తుందన్నారు. డ్రోన్ పరిశ్రమలో ప్రముఖ ఆవిష్కర్త గా ఐటి టెక్ వరల్డ్ ఏవిగేషన్ నిలుస్తుందని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అద్భుతమైన డ్రోన్ పాలసీ కార్యక్రమం కోసం తన షార్ట్‌లిస్ట్‌ను ప్రకటించినందుకు ఆనందంగా ఉన్నదన్నారు. భారత డ్రోన్ పర్యావరణ వ్యవస్థను వేగంగా మారుస్తున్న డ్రోన్ సిస్టమ్ డిజైన్, తయారీ (డీఎస్ డీఎం), డ్రోన్-ఎనేబుల్డ్ టెక్నాలజీ, సర్వీసెస్ (డీఈ టీఎస్)లో కంపెనీ మార్గదర్శక ప్రయత్నాలకు ఈ ముఖ్యమైన గుర్తింపుకి నిదర్శనం ఈ ఎంపిక అన్నారు. విధాన సంస్కరణలు, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా డ్రోన్ సాంకేతికతను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వ నిబద్ధతను నొక్కి చెబుతుందని, ఐటి టెక్ వరల్డ్ ఏవిగేషన్ షార్ట్‌లిస్టింగ్ పరిశ్రమల అంతటా డ్రోన్ స్వీకరణ, ఆవిష్కరణలను వేగవంతం చేయాలనే కంపెనీ దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. డ్రోన్ టెక్నాలజీలో అగ్రగామిగా, కంపెనీ ఆంధ్రప్రదేశ్ భారతదేశం మొత్తానికి స్థిరమైన, ముందుకు ఆలోచించే డ్రోన్ విధానాన్ని రూపొందించడంలో తన నైపుణ్యాన్ని అందించడానికి ఎదురుచూస్తోందని తెలిపారు.

సీపీఐ నేతకు దోనేపూడి పరామర్శ

విశాలాంధ్ర-విస్సన్నపేట : సతీవియోగానికి గురైన సీపీఐ మండల నాయకుడు వేగి వెంకటేశ్వరరావును జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ కోటేశ్వరరావు తదితరులు శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ, సీపీఐ మండల కార్యదర్శిగా, జిల్లా సమితి సభ్యునిగా, రైతుసంఘం నేతగా వేగి వెంకటేశ్వరరావు పార్టీ అభివృద్ధికి చేసిన కృషిలో ఆయన భార్య సావిత్రమ్మ ప్రోత్సాహం అభినందనీయమన్నారు. పార్టీ కార్యక్రమాల్లో వెంకటేశ్వరరావును చురుగ్గా పాల్గొనే దిశగా ఆమె కృషి చేయటంతోపాటు, తమ ఇంటికి వచ్చిన పార్టీసభ్యులందరికీ భోజనం ఏర్పాటు చేసి, పార్టీ చేసే పోరాటాలకు ఊపిరిలూదిందన్నారు. ఆమె లేనిలోటు వెంకటేశ్వరరావు కుటుంబానికి, పార్టీకి కూడా తీరనిదని పేర్కొంటూ ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపం వెలిబుచ్చారు. దళితహక్కుల పోరాట సమితి రాష్ట్ర నిర్వా హక కార్యదర్శి బుట్టి రాయప్ప, కౌలురైతుల సంఘం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి మేకల డేవిడ్, సీపీఐ విస్సన్నపేట మండల కార్యదర్శి మర్సకట్ల త్యాగరాజు, రైతుసంఘం తిరువూరు నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు దాడి ఆదినారాయణ, ఎ.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆటోను దగ్ధం

విశాలాంధ్ర-చల్లపల్లి : చల్లపల్లి నారాయణరావు నగర్లో గోవాడ నాగార్జునకు చెందిన ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు శనివారం తెల్లవారుజామున పెట్రోల్ పోసి దగ్ధం చేశారు. ఎప్పటిలాగానే రాత్రి ఇంటిముందు తన ఆటోను పార్కింగ్ చేసుకోగా, ఎవరో కావాలనే ఆటోను దగ్ధం చేశారని నాగార్జున తెలిపారు. ఆటో పాక్షికంగా దగ్ధమైంది. ఈఘటనపై చల్లపల్లి పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐఐ పిఎస్వి.సుబ్రహ్మణ్యం తెలిపారు.

తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదుప్రారంభం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : స్థానిక నరసింహస్వామి కోయిల గుడి దగ్గర ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద శనివారం తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమాన్ని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య ప్రారంభించారు. నమోదు కార్యక్రమం మండలంలో ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకొని పార్టీ ప్రయోజనాలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసి చైర్మన్ వేగినటి గోపాలకృష్ణమూర్తి మాజీ జెడ్పిటిసిలు గజ్జి కృష్ణమూర్తి కాకాని శ్రీనివాసరావు మాజీ దేవస్థానం చైర్మన్ కర్ల వెంకన్న నారాయణ మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు చుంచు రమేష్ బాబు కొలిపాక బ్రహ్మం నల్లపనేని కొండ కొత్తపల్లి సతీష్ కర్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్షతో దివ్యాంగ విద్యార్థులకు పథకాలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: దివ్యాంగ విద్యార్థులకు ప్రభుత్వం సమగ్ర శిక్ష ద్వారా అనేక పథకాలు కల్పిస్తున్నదని సమగ్ర శిక్ష కృష్ణ జిల్లా సహిత విద్య కో ఆర్డినేటర్ శ్రీ యస్. రాంబాబు అన్నారు. పాఠశాలకు హాజరు కాలేని దివ్యాంగ విద్యార్థులకు సహిత విద్య ఉపాధ్యాయులు ప్రతి శనివారం గృహ సందర్శన చేసి కృత్యాధార బోధనను చేస్తారు. వడ్లమన్నాడు గ్రామంలోని దివ్యాంగ విద్యార్థి ఇంటిని సందర్శన సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్ష ద్వారా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఫిజియోథెరపీ, అలవెన్సులు, మెడికల్ అసెస్మెంట్ క్యాంప్ లు నిర్వహించి ఉపకరణాల పంపిణీ, ట్యాబ్ ల ద్వారా బోధన వంటి కార్యక్రమాలు జరుగుతున్నాయని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులను విద్యార్థికి అందుతున్న ఎలవెన్సులు, రాయితీలు తదితర వివరములు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏ. పి. ఓ. కె. ఏడుకొండలు, ఐ.ఈ.ఆర్పీ అబ్దుల్ హమీద్ లు పాల్గొన్నారు.

దీపావళికి భద్రతా ప్రమాణాలు పాటించాలి : ఎస్పీ

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవడానికి జిల్లా ఎస్పీ ఆర్. గంగాధర రావు శనివారం ఎస్పీ ఆఫీసులో సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా నిబంధనలకు విరుద్ధంగా టపాసులు అక్రమంగా నిల్వ ఉంచినా, విక్రయించినా వారిపై ప్రేలుడు పదార్థాల చట్టం ఐపిసి సెక్షన్ ప్రకారం చర్యలు తప్పవని జిల్లాఎస్పీ ఆర్ గంగాధర రావు హెచ్చరిం చారు. ప్రజలు తమ భద్రత, శ్రేయస్సును దృష్టిలో ఉంచు కొని పోలీస్ వారికి సహకరించాలని కోరారు. దీపావళి పండుగను పురస్కరించుకొని కొంతమంది అక్రమార్కులు లాభాలను ఆశించి సుదూర ప్రాంతాల నుండి బాణసంచాను కొనుగోలు చేసి తమ నివాస ప్రాంతాల్లో నిల్వ చేయడం, నివాస గృహాల్లోనే కొంతమంది బాణా సంచా తయారీ కేంద్రాలుగా నిర్వహిస్తున్నారు. బాణాసంచాను అనుమతులు లేకుండా నిల్వ ఉంచినా, తయారు చేసినా, విక్రయాలు జరిపినా వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఎలాంటి ప్రమాదాలకు తావు లేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తెలిపారు. బాణసంచా విక్రేతలకు నియమ నిబందనలు గురించి తెలియజేయడం జరిగిందన్నారు. దీపావళిని పురస్కరించుకొని బాణసంచా తయారీ, మరియు విక్రయ దారులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడమే కాక ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. బాణసంచా గురించి సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీసు వారికి, డయల్ నెం. 100కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడుతుందని జిల్లా ఎస్పీ ఆర్. గంగాదర రావు తెలిపారు.

అధ్వానంగా రోడ్లు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోనే మేజర్ గ్రామమైన కాజ గ్రామంలో బ్రిటిష్ కాలం నాటి రహదారుల తో పడరాని పాట్లు పడుతున్నా పాలకులు పట్టించుకోవడం లేదని రజకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో, మండలంలో, నియోజకవర్గంలో పాలకులు మారుతున్నా రజకుల బజారుకు రహదారి సౌకర్యం లేక దుర్భర జీవితాన్ని అనుభవిస్తున్నారంటే అతిశయోక్తి కాదు. వారి బజారు దశాబ్దన్నర కాలంగా ఆ రహదారి అభివృద్ధి చెందడం లేదు.

నేడు చల్లపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం

విశాలాంధ్ర-చల్లపల్లి : క్రాఫ్ట్ కౌన్సిల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆదివారం చల్లపల్లి పదమరవీధిలోని శ్రీరామలింగ చౌడేశ్వరి అమ్మవారి కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు శ్రీవిఘ్నేశ్వర వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ మేనేజర్ బళ్లా జయప్రకాష్ తెలిపారు. ఉదయం ఎనిమిది గంటల నుంచీ మధ్యాహ్నం రెండు గంటల వరకు వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని అంగలూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 150 మంది విద్యార్థులకు కంటి స్క్రీనింగ్ పరీక్షలు చేసి 15 మందికి కళ్ళజోళ్ళు అవసరం అని నిర్ధారించారు. కళ్లజోళ్లు అవసరమైన విద్యార్థులకు గుడ్లవల్లేరు లయన్స్ క్లబ్ నుంచి ఉచితంగా కళ్లజోళ్లను అందిస్తామని లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. కాగా లయన్ అరెకపూడి రామకృష్ణ చౌదరి కుమారుడు కీ.శే శివ హర్ష జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు, పాఠశాల సిబ్బంది పాల్గొనారు.

పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : శాసనమండలిలో పట్టభద్రుల ప్రతినిధిగా మంచి నాయకుడిని ఎన్నుకునేందుకు పట్టభద్రులైన ప్రతి ఉద్యోగి ఓటు హక్కు నమోదు చేసుకోనేల కృషి చేయాలని, జిల్లాలోని ప్రతి తాలూకా కేంద్రాలను ఎన్జీవో హోం లలో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు చేసుకొనుటకు సహాయక కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు వారి కుటుంబ సభ్యులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, బ్రాకెట్ ఓటర్గా నమోదు ఎటువంటి ఇబ్బందులు వచ్చిన సహాయక కేంద్రాల ద్వారా పరిష్కారం చేసుకోవాలని ప్రతి ఒక్కరూ బాధ్యతగా నమోదు కావాలని కోరారు. ఉద్యోగుల పెండింగ్ బకాయిలను సాధ్యమైనంత త్వరలో చెల్లించాలని పీఆర్సీ కమీషన్ ని నియమించాలని ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ తెలిపారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ పశ్చిమ కృష్ణా జిల్లా కార్యవర్గ సమావేశం శనివారం గాంధీనగర్ లోని ఎన్జీవో హోమ్ నందు జిల్లా అధ్యక్షుడు ఎ. విద్యాసాగర్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో విద్యాసాగర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రా యుధం వంటిదని ఓటు హక్కును వినియోగించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి డి. సత్యనారాయణ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు పి. రమేష్, బి. సతీష్ కుమార్, ఎం. రాజుబాబు, జి. రామకృష్ణ, గోపాలకృష్ణ, ఎం. నాగార్జున, విశ్వనాథ్, దిలీప్ కుమార్, నాగేంద్ర వివిధ తాలుక యూనిట్ల కార్యవర్గ సభ్యులు పురుషోత్తమ రాజు, కృష్ణారావు, శివారెడ్డి, రవికుమార్, రఘుపతి, ఫణికుమార్, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాద భీమా

విశాలాంధ్ర-ఏ కొండూరు : రూ.100 టిడిపి సభ్యత్వంతో రూ.5 లక్షల ప్రమాద భీమ పొందవచ్చని ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2024-26 టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని ఏ కొండూరు మండలం రేపూడి గ్రామంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టీడీపి నాయకులు కార్యకర్తలు నడుమ శనివారం ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు లాంచనంగా ప్రారంభించారు. 2 రూపాయల సభ్యత్వం నుండి 100 రూపాయల సభ్యత్వం వరకు వెళ్లిన ఘనత టిడిపి పార్టీకి చెందుతుందని టిడిపి కార్యకర్తలు సభ్యత్వం నమోదు చేసుకోవడం టిడిపి నాయకులకు కార్యకర్తలకు ఒక గౌరవంగా మారిందని ఆయన అన్నారు. తిరువూరు నియోజకవర్గంలో ఈసారి 1,20,000 సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని తనే స్వయంగా పర్యవేక్షించి టిడిపి సభ్యత్వాలను నమోదు చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. నాకు ఏ కొండూరు మండలం అంటే ఎంతో ఇష్టమైనదిగా భావించి మండలంలో ప్రతి గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దటమే కాకుండా గ్రామాల్లో మౌలిక వసతులు రూపకల్పనకు తన వంతుగా కృషి చేస్తానని అలానే జలజీవన్ మిషన్ ద్వారా ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి కృష్ణా జలాల నీటి కుళాయిని అందించే అందుకు పైపులైన్ నిర్మాణ పనులు పెద్ద ఎత్తునప్రాతిపన జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా టిడిపి మొదటి సభ్యత్వ కార్యక్రమాన్ని టీడీపి మండల పార్టీ అధ్యక్షులు గడ్డి కృష్ణారెడ్డికి సభ్యత్వాన్ని నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ అలవాల రమేష్ రెడ్డి ఎన్టీఆర్ జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి వాసం మునియా మండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు రేపూడిమాజీ సర్పంచ్ కోటేశ్వరరావు పోలిశెట్టిపాడు సర్పంచ్ చిట్టిబాబు పిన్నమనేని శ్రీనివాసరావు మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఆదం షరీఫ్ బెజవాడ శంకర్ మోర్ల తిరుపతిరావు వివిధ గ్రామాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, Nagamahapadmaja **Kurma** (Old Name), W/o. Busam Kota Venkata Syamala Rao, R/o. D.No. 9-272/1, SER Center, Exice Office Road, Prasadampadu, Ramavarappadu (P), Vijayawada - 521 108, Krishna Dist., A.P. **I,** declare that **I,** have changed my name as **BUSAM NAGA PADMAJA** (New Name). Here after my name is known and called as **BUSAM NAGA PADMAJA.**

CHANGE OF NAME

I, ADLUR BALRAJU KISHORE (Old Name), **S/o. ADLURI BALARAJU,** residing at FF-3, Sri Bhavya Residency, Goli Krishna Street, Vijayawada (Rural), A.P.-521108. I have Changed my name as **ADLURI BALARAJU KISHORE** (New Name), **S/o. ADLURI BALA RAJU,** Henceafter my name is Known as **ADLURI BALARAJU KISHORE** (New Name), **S/o. ADLURI BALARAJU,** for all purposes.

దస్తావేజు పోయినది

తోట శ్రీనివాసరావు, S/o. కృష్ణారావు స్థిరాస్తి దఖలు దస్తావేజు నెం.1065 / 2017, గ్రామ సర్వే నెం. 61/4 రు, 1వ పుస్తకం ది. 07.10.2024న కంకిపాడు బస్టాండ్ వద్ద బండిపై వెళ్ళుచుండగా సదరు ఒరిజినల్ దస్తావేజులున్న బ్యాగు పోయినది. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయ ప్రార్థన.

సెల్: 9848889544

Before The Honorable District Consumer Disputes Redressal Commission at Vijayawada
C.C.No. 193/2024

Between :
Smt. Balivada Maheswari
... Complainant
And
M/s Chalasani Infra Projects Pvt Ltd., O/o at 52-1/1-1B, Ground Floor, Near Bakers In, Veterinary Colony, Vijayawada- 520 008, Reptd. by its Diractor M/s Chatla Mallika, D/o Chatla Kantha Rao
... Opposite party

పై కేసులో **Opposite party** వారు ది. **29-11-2024**న ఉదయం **10-30** గం॥లకు జిల్లా వినియోగదారుల ఫోరం, విజయవాడ నందు స్వయంగా కానీ, అడ్వకేట్ ద్వారా గాని హాజరై తమ వాదనలను వినిపించవలెను. లేనిచో మీకు వ్యతిరేకముగా జిల్లా వినియోగదారుల ఫోరం, విజయవాడ వారు ఆర్డరు ఇవ్వడం జరుగుతుందని తెలియపరచటమైనది.

(BY ORDER OF HON'BLE FORUM)

VENKAT. S.P.M.
Advocate for Complainant
Krishnalanka, Vijayawada
Cell : 93461 85636
Vijayawada : Dt : 25-10-2024

పశుగణన నిష్పక్షపాతంగా నిర్వహించాలి : ఎమ్మెల్యే కాగిత

విశాలాంధ్ర-బంటుమిల్లి:- ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పశుగణన కార్యక్రమాన్ని పశుసంవర్ధకశాఖ అధికారులు, సిబ్బంది నిష్పక్షపాతంగా నిర్వహించి పాడిరైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ పశుసంవర్ధకశాఖ అధికారులకు సూచించారు. బంటుమిల్లి మండలంలో ఈ నెల 25వ తేది నుండి 2025 ఫిబ్రవరి 28వ తేదీ నిర్వహిస్తారని 21వ జాతీయ అఖిల భారత పశుగణన కార్యక్రమానికి సంబంధించి శనివారం నాగేశ్వరరావుపేటలో కాగిత కృష్ణప్రసాద్ ఇంటివద్ద పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రచారగోడ పత్రికను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పశుసంవర్ధకశాఖ అధికా రులు, సిబ్బంది క్రియాశీలక పాత్ర పోషించి క్షేత్ర స్థాయిలో నిష్పక్షపాతంగా పశుగణన కార్యక్రమాన్ని పూర్తిచేయాల న్నారు. కృష్ణాజిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ చిన నరసింహులు ,ప్రాంతీయ పశువైద్య సహాయ సంచాలకులు డాక్టర్ కె

బాబురావు ,పెడతుమ్మిడి వైద్యులు వి స్ఫూర్తి, అర్తమూరు వైద్యులు ఎల్ రాజీవ్ నాయక్, గూడూరు వైద్యులు విజయ, వైద్య సహాయకులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణుల భృతికి రక్షణ కల్పించండి

కులవృత్తే ఆధారంగా బతుకుతున్న మాకు పోటీగా ఇతర కులాలవారు ఏర్పాటు చేస్తున్న బార్బర్ షాపులను తొలగించి మా జీవనాధారానికి ఆటంకం లేకుండా చూడాలంటూ బంటుమిల్లి, కృత్తివెన్ను మండలంలోని నాయి బ్రాహ్మణులు శనివారం ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్‌కు శ్రీ వినాయక నాయి బ్రాహ్మణ సంఘ నాయకులు వినతిపత్రం అందజేశారు. బంటుమిల్లిలో శ్రీ వినాయక నాయిబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణుల పలు సమస్యలపై శనివారం ఎమ్మెల్యేకి వినతి పత్రం ఇచ్చారు. నాయిబ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షులు పొదిలి వెంకన్న మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు జీవనోపాధి కులవృత్తి పైనే ఆధారపడ్డారని, వేరే పని రాదని అటువంటి మా కులవృత్తిపై వేరే కులాల వారు మాకు కుల వృత్తి షాపులు పెట్టటం మా కడుపులు కొట్టడమేనని ఆయన తెలిపారు. కొమ్మలపాటి రవి మాట్లాడుతూ వేరే కులాల వారు షాపులు పెడితే నిరసనలు చేస్తామని తెలిపారు. కాగిత కృష్ణ ప్రసాద్ స్పందించి వేరే కులం వారు ఏర్పాటు చేసే షాపుని అడ్డుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు ముత్యాలపల్లి దుర్గారావు, మేడూరి సాయి, బి. సుబ్బారావు,కె. కోటి, మాటూరి శేషు పాల్గొన్నారు.

టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకోవాలి : రావి

విశాలాంధ్ర-గుడివాడ : టీడీపీ సభ్యుడినని ప్రతి ఒక్కరూ గర్వంగా చెప్పుకునే పరిస్థితి నేడు రాష్ట్రంలో ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయంలోని ప్రజావేదికలో టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని రావి వెంకటేశ్వరరావు లక్ష రూపాయిలు చెల్లించి తొలి శాశ్వత టిడిపి సభ్యత్వని తీసుకుని సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గతంలో గుడివాడ నియోజకవర్గంలో 46వేల సభ్యత్వాలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, సీనియర్ టిడిపి నాయకులు అర్బన్ బ్యాంక్ మాజీ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, గుడివాడ రూరల్ నందివాడ మండలాల టిడిపి అధ్యక్షులు వాసే మురళి, నాయకులు పాల్గొన్నారు.

విజయభాస్కర్‌కు సత్కారం

విశాలాంధ్ర-గుడివాడ : స్థానిక రాజేంద్ర నగర్‌లోని విద్యాలయ స్కూల్‌లో డైరెక్టర్ విజయ భాస్కర్ దంపతులను పలువురు సత్కరించారు. శనివారం ఇటీవల డాక్టర్ అబ్దుల్ కలాం అవార్డు అందుకున్నందున సందర్భంగా విద్యాలయ స్కూల్‌లో డైరెక్టర్ బొప్పన విజయభాస్కర్ దంపతులను పలువురు సత్కరించారు. స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది విజయభాస్కరును దుశ్శాల్వ, పూలదండలతో సత్కరించారు.

శతావధాని వారణాసికి కళాపీఠం వార్షిక పురస్కారం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : సంగీత సాహిత్య కళానిధి, గానకళా ప్రపూర్ణ, హరికథ చూడామణి, అష్టావధాని శ్రీమాన్ నల్లాన్ చక్రవర్తుల కృష్ణమాచార్యుల శతజయంతి సంగీత, సాహిత్య, సన్మానోత్సవములు కృష్ణమాచార్య కళాపీఠం ఆధ్వర్యంలో 5 రోజుల పాటు శివరామక్షేత్ర శ్రవణ సదన వేదిక(రామకోటి)పై జరుగుతున్నాయి. శతావధాని డాక్టర్ వారణాసి శివరామకృష్ణకు కృష్ణమాచార్యుల వారి శతజయంతి సంగీత సాహిత్య సమ్మానోత్సవాల్లో నాలుగవ రోజు శనివారం కళాపీఠం వార్షిక పురస్కార ప్రదానం జరిగింది. డాక్టర్ దీవి నరసింహ దీక్షిత్ చేతుల మీదుగా మహాకవి వారణాసి అందుకున్నారు. వేదికపై కళా పీఠం అధ్యక్ష కార్యదర్శులు ఎన్ సి హెచ్ బుచ్చాయాచార్యులు, రంగనాయకి, ఎన్ సి హెచ్ శ్రీరామ చక్రవర్తి, టికెవి రామానుజాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల పంపిణీ

విశాలాంధ్ర-పమిడిముక్కల: పాఠశాలలో క్రీడలు ఆడే విద్యార్థులు రాణించేందుకు దాతల సహకారం అవసరమని గుడివాడ, ఉయ్యూరు ఉప విద్యాశాఖాధికారి ఐ.పద్మారాణి అన్నారు. శనివారం తాడంకి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సదరు పాఠశాల పూర్వపు విద్యార్థి అరిగే ప్రభాకరరావు కుమారుడు అరిగే అజయ్ క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఇన్చార్జి హెచ్ఎం సీహెచ్. రవికుమార్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా రాయచోటి లో అండర్-17 కబడ్డీ పోటీలకు తాడంకి పాఠశాల నుంచి బోల్లెద్దు అభినయ్ తేజ పాల్గొంటున్నాడని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యాయమ ఉపాధ్యాయులు ఏ.పి.రాజు,పి.రవీంద్ర ఉపాధ్యాయులు భలే ఉమామహేశ్వరరావు యంయం హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

మద్యం షాపులను మార్చండి : ఎలిజబెత్ రాణి

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరంలో రెండు మద్యం షాపులు చట్ట విరుద్ధంగా దేవాలయాలు, పాఠశాలల వద్ద ఇచ్చిన పరిమిషన్లు, వెంటనే మార్చు చేయాలనీ గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజ బెత్ రాణి గన్నవరం ఎక్సైజ్ సిఐ గారికి వినతి పత్రం ఇచ్చినట్లు తెలిపారు.విద్యార్థులకు మహిళలకు ప్రజలకు చట్ట విరుద్ధంగా ఇచ్చిన కొనయచేరు దగ్గరషాప్, సెంట్ జోన్ స్కూల్ దగ్గర షాపులను ఈ రెండు షాపులు మార్చు చేయాలని కోరారు.

చదువుపై తల్లిదండ్రులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రతి విద్యార్థి కళాశాలలో క్రమశిక్షణతో మెలుగుతూ విద్యాభ్యాసం కొనసాగించాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, ర్యాగింగ్ తోపాటు ఇతర కార్యకలాపాలు పాల్పడకుండా ఉండి ఉన్నతులుగా ఎదగాలని ఆకాంక్షించారు ఇదే సమయంలో విద్యార్థులు ట్యూషన్ ఫీజు కళాశాల ఖాతాలో, స్కాలర్షిప్ తల్లిదండ్రులు ఖాతాలో జమ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ కె ఆర్ మంజుల తో పాటుఅధ్యాపకులు డాక్టర్ ఎల్ వి కృష్ణారావు, డాక్టర్ ఎం సుందర రావు, డాక్టర్ సిహెచ్ ఆనంద్.కుమార్, బి శివ నాగేశ్వరరావు, డాక్టర్ ఎన్ వెంకటేశ్వర్లు, డాక్టర్ ఏ.వి.వి. మల్లేశ్వరమ్మ, జగదాంబిక, జి సురేష్ బాబు పాల్గొన్నారు.

అవురు పూడిరీ సర్వే గ్రామసభలో 18 దరఖాస్తులు

విశాలాంధ్ర-కూచిపూడి: మొవ్వ మండలం అవురుపూడి గ్రామంలో 933. 91 ఎకరాలలో గతంలో నిర్వహించిన రీ సర్వేలో వచ్చిన భూ సమస్యలు పరిష్కారానికి శనివారంనిర్వహించినరీసర్వే ప్రాజెక్టు గ్రామ సభలో వివిధ సమస్యల పరిష్కారానికి 18 దరఖాస్తులు అందాయి. గ్రామ సర్పంచ్ ఏనుగు ఝాన్సీ లక్ష్మి అధ్యక్షతన జరిగినఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ కే మస్తాన్, రీసర్వే డి. టి. పి.జగన్మోహనరావు, మండల సర్వేయర్ ఏ కిషోర్, సచివాలయ సర్వేయర్ జి రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి జగదీష్, వి.ఆర్.ఓ.లు ఏ రవి, రెహమున్నీసా తదితరులు పాల్గొన్నారు.

26న మాలల మహాగర్జ సభ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : సుప్రీంకోర్టు ఇచ్చిన రాజ్యాంగ వ్యతిరేక ఎస్సీఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ,క్రీమిలేయర్ తీర్పును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ రాజ్యాంగ ఆమోద దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ హక్కుల పరిరక్షణ కోసం నవంబర్ 26వ తేదీన నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఉన్న బైబిల్ మిషన్ గ్రౌండ్స్‌లో అఖిల భారత మాల సంఘాల జెఏసి ఆధ్వర్యంలో లక్షలాది మాలలతో మాలల మహాగర్జ సభ నిర్వహిస్తున్నామని జెఏసి చైర్మన్ మాజీ ఐఆర్ఎస్ అధికారి డా. ఉప్పులేటి దేవి ప్రసాద్,ఇతర నాయకులు తెలిపారు. శనివారం గాంధీనగర్‌లోని హోటల్ ఐలాపురంలో జెఏసి ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల ఫ్రాన్సిస్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మహాగర్జ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలోజెఏసి చైర్మన్ ఉప్పులేటి.దేవి ప్రసాద్ మాట్లాడుతూ 2000 సం.లో జరిగిన ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చేశామని దాంతో 2004 లో వర్గీకరణ చెల్లదు అని సుప్రీమ్ కోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. జై భీమ్ రావ్ భారత్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జడ.శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ 20 శాతం పైన జనాభా గల మనం 3 శాతం గల కులాల వద్ద జీ హుజూర్ అనే పరిస్థితి వచ్చిందన్నారు.సుప్రీమ్ కోర్ట్ కూడా వర్గీకరణ తీర్పు ఇవ్వటం ఆశ్చర్యంగా ఉందన్నారు. భావితరాలకు జరిగే అన్యాయం మీద మా పోరాటం అన్నారు. రాష్ట్రంలో మాలలు, మాదిగలు ఎంత మంది ఉన్నారు అనే దానిపై లెక్కలు తెల్చాలి, అప్పుడు మాత్రమే వర్గీకరణకు వెళ్ళాలి, లేకపోతే ఊరుకునేది లేదు అన్నారు. మన సత్తా చాటాలి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జెఏసి నాయకులు పంతగాని.రమేష్

కఠోర దీక్షతోనే ఉత్తమ ఫలితాలు డీఎస్పీ మురళీధర్

విశాలాంధ్ర-చల్లపల్లి : కఠోర దీక్షతోనే ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతారని అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ అన్నారు. చల్లపల్లి విజయక్రాంతి కళాశాల ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్‌వి ఎల్ .క్రాంతి కళాశాలల కరస్పాండెంట్ దుట్టా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డీఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవంగా మెలుగుతూ సమాజంలో గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని సూచించారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎంపీపీ కోట విజయరాధిక, చల్లపల్లి సీఐ కె.ఈశ్వరరావు, ప్రిన్సిపాల్ దుట్టా శివరామప్రసాద్లు ప్రసంగించారు. అతిథులను సత్కరించి జ్ఞాపికలు అందచేశారు.

విద్యార్థులకు సామగ్రి వితరణ

విశాలాంధ్ర -పమిడిముక్కల: శ్రీ షిర్డీ సాయి సేవా సమితి అధ్యక్షులు, కూడేరు కు చెందిన దొడ్డ పూర్ణచంద్రరావు పాఠశాల విద్యార్థులకు నోట్స్,ప్యాడ్స్ ఇతర సామాగ్రి పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్.ఎ.కె.స్వామి తెలిపారు.శనివారం ఐనపూరు ఉన్నత పాఠశాల లోని విద్యార్థులకు రూ. 15000లు విలువైన నోట్స్ ప్యాడ్స్ కలములు పాఠశాలకు ఉపయోగపడే సామాగ్రి పంపిణీ చేశారని ప్రతి సంవత్సరం దాత పూర్ణచంద్రరావు విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో దొడ్డ వెంకటేశ్వర లాల్, సూర్య వెంకట ప్రసాద్ గ్రామస్తులు పోపూరి శ్రీనివాస గుప్తా, సత్యనారాయణ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తల సంక్షేమానికి సభ్యత్వం



విశాలాంధ్ర-గన్నవరం : టిడిపి కార్యకర్తలు సంక్షేమానికి చంద్రబాబు నాయుడు సభ్యత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నారని టిడిపి గన్నవరంనియోజకవర్గం పార్టీ పరిశీలకులు వద్దన హరిబాబు అన్నారు. టిడిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల ప్రకారం శనివారం గన్నవరం టిడిపి కార్యాలయంలో సభ్యత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ప్రధానకార్యదర్శి. దొంతు చిన్న,గన్నవారం మండల టిడిపి అధ్యక్షులు జాస్తి వెంకటేశ్వరవు, ఉంగుటూరు మండల టిడిపి అధ్యక్షులు అరుమల్ల కృష్ణ రెడ్డి, యార్లగడ్డ సతీష్,విజయవాడ రురల్ మంగళం టిడిపి అధ్యక్షులు గోడళ్ల చిన రామారావు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ర్యాగింగ్ వద్దు - చదువే ముద్దు

విశాలాంధ్ర-బంటుమిల్లి :- విద్యార్థులు ర్యాగింగ్ మహమ్మారి చేతులలో చిక్కుకుండా చదువుపై శ్రద్ధ పెట్టి బంగారు భవిష్యత్తుకు మార్గదర్శకులుగా నిలవాలని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి, మండలన్యాయ సేవాధికర సంస్థ కమిటీ చైర్మన్ బాస్కర్‌రావు అన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అవరణలో విద్యార్థులకు ర్యాగింగ్, చట్టలపై అవగాహన కార్యక్రమాన్ని బంటుమిల్లి జూనియర్ సివిల్ కోర్టు అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొన్నా న్యాయమూర్తి బాస్కర్ రావు మాట్లడుతూ విద్యార్థులు తోటి విద్యార్థులతో మంచి స్నేహ భావంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ న్యాయవాది ఇల్లూరి రాయుడు ,బంటుమిల్లి బార్ అశోశియేషన్ అధ్యక్షులు యాళ్ళ సోమశేఖర్ (శ్యాంబాబు) ప్రిన్స్‌పాల్ ఎంజ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

కామధేనువు అమరావతి రాజధాని

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రానికి కామధేనువు అమరావతి రాజధాని అని మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ అమరావతికి కేంద్ర ప్రభుత్వం రైలు మార్గానికి అనుమతులు మంజూరు చేయడం ఆనందంగా ఉందన్నారు. అమరావతి రైల్వే నిర్మాణ పనులతో రాజధాని అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. అమరావతి రైలు మార్గం కోసం కేంద్ర ప్రభుత్వంతో అనుమతులకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన కృషి అభినందనీయమని ఆయన కొనియాడారు. ఆయన సాధించిన విజయంగా తామెంతో గర్వపడుతున్నామని కొండలరావు అన్నారు.

అబ్బురపరచిన ఓపెన్ హౌస్

విశాలాంధ్ర-మంగళగిరి : ఆరవ పటాలంలో పోలీసు అమరవీరుల వారో త్సవాలలో భాగంగా శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహిం చారు. వివిధ ఆయుధాలు(తుపాకులు) గురించి స్కూల్ పిల్లలకు, కాలేజీ పిల్లలకు వివరించారు. ఈ కార్యక్రమానికి బెటాలియన్ అడిషనల్ కమాండెంట్ డి.ఆశీర్వాదం, అసిస్టెంట్ కమాండెంట్లు కె.వెంకటేశ్వర్లు, డి.వెంకటేశ్వర్లు, పటాలం అధికారులు, సిబ్బంది, మంగళగిరి పరిసర ప్రాంత స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

వాలీబాల్‌లో ప్రభుత్వ కళాశాల విద్యార్థినికి ప్రథమ బహుమతి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: ఈ నెల 23వ తేదీన హిందూపరంలో నిర్వహించిన అండర్ 17 రాష్ట్ర స్థాయి బాలికల వాలీబాల్ టోర్నమెంట్‌లో గుంటూరు ప్రభుత్వ జూనియర్ (బాలికల) కళాశాల జూనియర్ సీఈసీ విద్యార్థిని బి.మనీషా గుంటూరు టీమ్ నుండి పాల్గొని ప్రథమ బహుమతి పొందింది. ఈ సందర్భంగా శనివారం కళాశాల ప్రిన్సిపల్ జి.సునీత, ఉపాధ్యాయురాలు వై.సునీత రాణి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ మాధవిలత మనీషాను అభినందించారు.

సాంకేతిక పరిజ్ఞానంతో వాతావరణ మార్పులను నియంత్రించవచ్చు..

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ద్వారా వాతావరణ మార్పులను సమర్థవంతంగా నియంత్రించవచ్చని ఏపీ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ డాక్టర్ పి.ప్రసాద రావు అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ లా డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 'బ్రిడ్జింగ్ ద గ్యాప్ : లీగల్ అండ్ టెక్నికల్ అప్రోచెస్ టు క్లైమేట్ చేంజ్ అనే అంశంపై రెండవ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌ను శనివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ పి.ప్రసాద రావు మాట్లాడుతూ చట్టబద్ధ చర్యలు సాంకేతిక పరిష్కారాలకు సరైన మార్గాన్ని ఏర్పరుస్తాయన్నారు. ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పులు ఇప్పుడు ఒక ప్రధాన సమస్యగా మారిందని, వాతావరణ మార్పులు మన దేశంలో విపత్తులని సృష్టిస్తోందన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి చట్టబద్ధతతో కూడిన సాంకేతిక పరిష్కారాలను అనుసంధానం చేయడం చాలా ముఖ్యమన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఫారెస్ట్ కమిటీ మెంబర్, ఇంగ్లాండ్ అండ్ వేల్స్ సుప్రీంకోర్ట్ సోలిసిటర్ రమేష్ బి.విశ్వనాథ్ మాట్లాడుతూ క్లీన్ ఎనర్జీ టెక్నాలజీ, స్మార్ట్ అగ్రికల్చర్, కార్బన్ కాప్చర్ టెక్నాలజీ వంటి సాంకేతికతలు మంచి వాతావరణానికి అనుకూలంగా ఉంటాయన్నారు. ఆన్‌లైన్‌లో సుప్రీం కోర్టు ఆఫ్ ఇండియా మాజీ జస్టిస్, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మాజీ చైర్‌పర్సన్ జస్టిస్ స్వతంతర్ కుమార్ మాట్లాడుతూ వాతావరణ మార్పులు తట్టుకునే చట్టపరమైన, సాంకేతిక మార్గాలు గురించి తెలుసుకోవడం అనేది ప్రస్తుత ప్రపంచానికి చాలా అవసరమన్నారు. ఫ్యూయల్ మీద ఆధారపడే వాహనాల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించడం ద్వారా గాలి కాలుష్యాన్ని తగ్గించవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ప్రాంతంలో వైసీపీకి షాక్

విశాలాంధ్ర-తుళ్ళూరు : తాడికొండ నియోజకవర్గం అమరావతి ప్రాంతంలో వైసీపీకి గట్టి షాక్ తగిలింది. ఆ పార్టీ యువజన విభాగం ప్రధాన కార్యదర్శి చలివేంద్ర సురేష్, జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ కుమార్ నేతృత్వంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆధ్వర్యంలో శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ జగన్‌మోహన్ రెడ్డి నాయకత్వంలో మేమందరం బలిపశువులయ్యామని, వైసీపీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని అన్నారు. రానున్న రోజులు కాంగ్రెస్ పార్టీవేనని, రాహుల్ గాంధీ నాయకత్వం దేశానికి అవసరమని అన్నారు. షర్మిలమ్మ నాయకత్వాన్ని ఆంధ్ర రాష్ట్ర ప్రజలు విశ్వసిస్తున్నారని, అందుకే కాంగ్రెస్‌లో చేరినట్లు తెలిపారు. అతికొద్ది రోజుల్లోనే వైసీపీ నుంచి కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు ఉంటాయని జిల్లా అధ్యక్షులు చిలకా విజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొర్రా రవిచంద్ర, అమరావతి నగర అధ్యక్షులు కొమ్మినేని సురేష్, తూళ్లూరు మండల మాజీ అధ్యక్షులు అడుసుమల్లి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గౌతమ్‌రెడ్డిని గెలిపించుకుందాం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీగా పునూరి గౌతమ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకునే బాధ్యత ప్రతి ఒక్క వైసీపీ కార్యకర్తపై ఉందని తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్.నూరి ఫాతిమా పిలుపునిచ్చారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఓటర్ల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ మేరకు శనివారం మంగళదాస్ నగర్ తూర్పు వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పట్టభద్రుల ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతంగా చేసేందుకు స్థానిక ప్రజలతో కలిసి ఓటర్ నమోదు ప్రక్రియ త్వరగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

బాణసంచా విక్రయాలకు అనుమతి తప్పనిసరి

విశాలాంధ్ర-దుగ్గిరాల : మండల పరిధిలోని గ్రామాల్లో దీపావళి మందు గుండు సామాగ్రి విక్రయించనున్న వ్యాపారులు తప్పనిసరిగా అనుమతులు పొందాలని దుగ్గిరాల ఎస్సై వెంకట రవి తెలిపారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దుగ్గిరాల, ఈమని సెంటర్, రేవేంద్రపాడు, చిలువూరు గ్రామాల్లో పోలీసు వారి నిబంధనల ప్రకారం లైసెన్సులు పొందిన వారు మాత్రమే దీపావళి సామాగ్రి అమ్ముకునే అవకాశం ఉందన్నారు. అనుమతులు పొందకుండా విక్రయించేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

సీసీ రోడ్లకు భూమిపూజ

విశాలాంధ్ర-విజయపురిసౌత్ : మాచర్ల మండలం అలుగురాజుపల్లి గ్రామంలో రూ.5 లక్షలతో సీసీ రోడ్లకు మాచర్ల మండల సీనియర్ నాయకుడు గుండాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం భూమి పూజ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే బ్రహ్మారెడ్డి మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తుంటే కొందరు ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మేకల కొండలు, గుండాల చిన శ్రీను, నాగేశ్వరరావు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093

కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు రీజినల్ ఆఫీసు: 54-20-10/1ఏ, ఫ్లాట్ నెం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్ ఎదురుగా, మెయిన్‌రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, ఆం.ప్ర-520008.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(5) & 9(1) క్రింద రుణగ్రహీతకు స్థిరాస్తి యొక్క అమ్మకపు ప్రకటన

తేది:26.10.2024

టు, 1) శ్రీమతి సాయి కుమారి వెనిగళ్ల, భర్త వెనిగళ్ల సూరిబాబు(రుణగ్రహీత), 2) శ్రీ వెనిగళ్ల సూరిబాబు, తండ్రి వెనిగళ్ల వెంకటేశ్వర్లు (సహ-రుణగ్రహీత), నివాసం: 26- 34-33/12, అగ్రహారం, గుంటూరు అర్బన్, విజయవాడ, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా- 522004. మరియు ఇక్కడ కూడా నివాసం: 1) శ్రీమతి సాయి కుమారి వెనిగళ్ల, 2) శ్రీ వెనిగళ్ల సూరిబాబు, నివాసం: డి.నెం.11/3, రాధ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.302, రెండవ అంతస్తు, నందివెలుగు గ్రామపంచాయతీ, దుగ్గిరాల సబ్ డివిజన్, తెనాలి మండలం, గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్, ఇండియా-522004

విషయం: SARFAESI చట్టం, 2002 క్రింద HHFL ద్వారా సెక్యూర్డు అసెట్ అమ్మకం.

రిఫరెన్స్: రుణ ఖాతా నెం: AP/VWD/BENZ/A000000224 & AP/VWD/BENZ/A000000594

డియర్ మేడమ్స్/సర్స్

అధీకృత అధికారిగా పేర్కొనబడిన నేను, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్‌లోని రూల్ 2(ఎ) క్రింద రూపొందించబడిన సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 క్రింద మెసర్స్ హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, దీని కార్పొరేట్ ఆఫీసు: 167-169, 2వ అంతస్తు, లిటిల్‌మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు రీజినల్ ఆఫీసు:54-20-10/1ఏ, ఫ్లాట్‌నెం.43, 3వ అంతస్తు, ఎస్‌బిఐ బ్యాంక్‌ఎదురుగా, మెయిన్‌రోడ్, గురునానక్ కాలనీ, విజయవాడ, ఆం.ప్ర-520008 ఇకమీదట సెక్యూర్డ్ క్రెడిటార్‌గా పేర్కొనబడతారు. సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్)రూల్స్, 2002లోని రూల్స్ 8(5) మరియు 9(1) క్రింద ఈ నోటసు ఇవ్వబడుతున్నది. అవి క్రింది విధంగా ఉన్నాయి :

1) మీకు పంపబడిన దిగువ పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం స్థిరాస్తి ('సెక్యూర్డ్ అసెట్')కి సంబంధించి సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్‌ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002లోనిసెక్షన్ 13(4) క్రింద 12.11.2022 తేది నాటి స్వాధీనతా నోటీసును దయచేసి చూడండి మరియు సెక్యూర్డ్ అసెట్ స్పష్టమైన ప్రదేశంలో కూడా అతికించబడింది మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI యాక్ట్) నియమాల క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ తనఅధికారాను వినియోగించుకుంటూ హిందూజాహౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్) మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ ద్వారా 16-11-2022న డైలీ దినపత్రికల్లోఅనగా "ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి" లలో సదరు నోటీసులు ప్రచురించడం జరిగింది. 18-07-2024న కోర్టు నియమించిన రిసీవర్ ద్వారా ఆస్తి యొక్క భౌతిక స్వాధీనం తీసుకోబడింది

2) తదుపరి చెల్లించుతేదీ వరకు పూర్తి బకాయిలను మీరు హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కు చెల్లించగలరు మరియు అందుకు SARFAESI చట్టంలోని నియమాలు మరియు దాని క్రింద రూపొందించిన రూల్స్ ప్రకారం సెక్యూర్డ్ అసెట్స్ యొక్క దిగువ పేర్కొన్న భాగాన్ని హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ విక్రయించుటకు ప్రతిపాదిస్తుంది. హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్ బహిరంగ వేలం ద్వారా సెక్యూర్డ్ అసెట్ విక్రయించుటకు ఉద్దేశిస్తున్నది. గరిష్ట బిడ్/కొనుగోలు ధర ఏదైతే నిర్ణయించిన రిజర్వు ధర రూ.16,50,000/- (రూపాయలు పద హారు లక్షల యాభై వేలు మాత్రమే)కు తగ్గకుండా ఉన్న ఆఫర్స్‌ఇచ్చిన ఆసక్తిగల కొనుగోలుదారులలో ఒకరికి సెక్యూర్డ్ అసెట్ విక్రమించబడుతుంది. సీల్డు బిడ్/ ఆఫర్లు దాఖలు చేయుటకు చివరి తేది:12-11-2024 మరియు వేలం తేది:13-11-2024. వేలం ప్రకటన రెండు దినపత్రికల్లో అనగా, ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ & ప్రజాశక్తి" లో వరుసగా 27-10-2024న కుడా ప్రచురించబడుతోంది.

3) మేము ఇందుమూలంగా మీకు ప్రకటన ఇవ్వడమేమనగా, ఈ నోటీసు యొక్క 15రోజుల్లోగా పూర్తి రుణ సరాసరి మొత్తం 19-10-2024 నాటికి బకాయి 36,00,274/-(రూపాయలు ముప్పైఆరు లక్షల రెండు వందల డెబ్బై నాలుగు మాత్రమే), తదుపరి వడ్డీ, పెనల్ వడ్డీ, ఖర్చులు మరియు దానిపై చార్జీలుతోసహా మీరు పొందిన రుణానికి సంబంధించి రుణఒప్పందాలు మరియు ఇతర పత్రాలలో కలిగియున్న నియమ నిబంధనల ప్రకారం చెల్లించాలి. ఇంతకు ముందు కూడా వేలం నిర్వహించబడింద, అయితే రిజర్వ్ ధరకు సమానమైన బిడ్‌ను పొందలేకపోయింది. ఒకవేళ మీరు పూర్తి బకాయిలను చెల్లించకుంటే, మీకు ఏలాంటి ఎటువంటి తదుపరి నోటీసు ఇవ్వకుండానే మరియు దిగువ పేర్కొన్న సెక్యూర్డ్ అసెట్‌ను ప్రైవేట్ ట్రీటీ ద్వారా విక్రయించబడుతుంది. మీరు సెక్యూర్డు అసెట్ అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయాన్ని సర్దుబాటు చేసిన తరువాత హెచ్‌హెచ్‌ఎఫ్‌ఎల్‌కి చెల్లించాల్సిన రుణ మొత్తంలో ఏదేని కొరత ఉంటే, అది మీ నుండి రికవరీ చేయబడుతుందని మీరు గమనించాలి.

స్థిరాస్తి (సెక్యూర్డు అసెట్) యొక్క వివరణ: నందివెలుగు గ్రామం మరియు గ్రామపంచాయతీ, దుగ్గిరాల సబ్ డివిజన్, ఎస్ ఆర్‌ఓ. దుగ్గిరాల పరిధిలో గుంటూరు జిల్లా, ఆంధ్ర ప్రదేశ్‌లోని డివిజన్ నెం.11/3 లోని నీటి కుళాయి కనెక్షన్, మెట్లతో అన్ని ఇతర ఉమ్మడి ఈస్‌మెంటరీ హక్కులు మరియు వసతులతో ఉమ్మడి ఏరియాతోకలిపి 1525.0చ.అ.ల ప్లింత్ ఏరియాతో 2వ అంతస్తులోని ఫ్లాట్ నెం.302లో "రాధ రెసిడెన్సీ" పేరు & శీర్షిక క్రింద నిర్మించిన అపార్ట్‌మెంట్‌లోని 1849.0 చ.గ.లు లేదా 1545.94 చ.మీ.ల పూర్తి విస్తీర్ణంలో నిర్మించిన 75.70 చ.గ.లు లేదా 63.29 చ.మీ.ల విస్తీర్ణంలో అవిభక్త మరియు పేర్కొనబడని ఉమ్మడి హక్కు వాటా మొత్తం. సరిహద్దులుగా ఉంది: షెడ్యూల్: "ఏ": పూర్తి స్థలానికి సరిహద్దులు: తూర్పు: కట్టా గంగాధర తిలక్‌కి చెందిన స్థలం, దక్షిణం: హనుమాన్ పాలెంకు వెళ్తున్న రోడ్డు, పడమర: అరిశెట్టి వెంకట్‌రావుకు చెందిన స్థలం, ఉత్తరం: అరిశెట్టి రాధారాణికి చెందిన స్థలం. ఐటం నెం.2: "బి" షెడ్యూలు-ఫ్లాట్ సరిహద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర: ఉమ్మడి కారిడార్, ఉత్తరం: ఓపెన్ టు స్కై

సం/- (అధీకృత అధికారి), హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ ప్రదేశం: గుంటూరు, తేది: 27-10-2024

తణుకు టీడీఆర్ బాండ్ల బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తణుకు టీడీఆర్ బాండ్ల బాధితులను వెంటనే ఆదుకోవాలని తణుకు టీడీఆర్ బాండ్ల బాధితుల సంఘం సభ్యుడు సురేష్ బాబు, బాధితుల సంఘం గుంటూరు జిల్లా కన్వీనర్ యాగంటి అవినాష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. శనివారం స్థానిక అరండల్‌పేటలోని ఒక ఓ హోటల్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా అవసరాల కోసం ప్రైవేట్ వ్యక్తుల వద్ద భూములు స్వీకరించేటప్పుడు వారికి నష్టపరిహారం కోసం టీడీఆర్ బాండ్లు జారీచేస్తారని తెలిపారు. ప్రభుత్వ వెబ్‌సైట్లల్లో డీఎంఎస్ పోర్టల్లో పెట్టిన టీడీఆర్ బాండ్లనే కొనుగోలు చేసిన బిల్డర్లు కోట్లల్లో నష్టపోయారన్నారు. దీనిపై ప్రజా ప్రతినిధులు, అధికారులను గత ప్రభుత్వ హయంలో కలిసినప్పటికీనీ లాభం లేకుండా పోయిందన్నారు. టీడీఆర్ బాండ్ల వ్యవహారంలో గత ప్రభుత్వ హయంలో పెద్ద స్కాం జరిగిందని ఆరోపించారు. అందులో ప్రభుత్వ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు ఉన్నారని గుర్తు చేశారు. కోర్టు మెట్లు ఎక్కిన న్యాయం జరగలేదన్నారు. 800 మంది పైగా బిల్డర్లు గత ప్రభుత్వ నిర్ణయం కారణంగా రోడ్డున పడ్డామని, ప్రస్తుత ప్రభుత్వం హయంలో గజం రూ. 40వేలు చెల్లించి కొనుగోలు చేసిన టీడీఆర్ బాండ్ల విలువ ప్రస్తుతం రూ.500లు చేస్తుందని చెప్పటంతో బిల్డర్లకు కోట్లలో కష్టం వాటిల్లుతుందని, దీంతో చేసేది లేక బిల్డర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వ హయాంలోనైన న్యాయం చేస్తారనే నమ్మకంతో 2024 ఎన్నికల్లో కూటమి ప్రభుత్వ విజయానికి పనిచేశామన్నారు. ప్రస్తుతం తమ సమస్యను కూటమి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లామని చెప్పారు. సీఎం చంద్రబాబు తణుకు టీడీఆర్ బాండ్ల బాధితుల వ్యవహారంపై తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు. ఆడిటర్ పీవీ మల్లిఖార్జునరావు మాట్లాడుతూ అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం టీడీఆర్ బాండ్ల విషయంలో దిద్దుబాటు చర్యలు చేపట్టాలని, తక్షణమే బిల్డర్లకు ఉపశమనం కలిగించాలని కోరారు. సమావేశంలో బాధితుల సంఘం నాయకులు ఏవీఎస్ మూర్తి శ్రీనాథ్, యోగేశ్వరరావు, బిల్డర్ల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

దస్తావేజు పోయినది

గుంటూరు సిటీ, కొత్తపేట, కుగ్గర్ హాస్పిటల్ క్వార్టర్స్, డోరు నెం.50-1-36లు కాపురస్తులు (లేటు) **మల్లవరపు జగన్మోహన రావు గారి భార్య మల్లవరపు మేరి సత్యవేదం (సెల్: 98480 97321)** అను నేను నా పేరిటకు గుంటూరు ఎస్ఆర్ఓ నందు రిజిష్టరు కాబడిన విక్రయ దస్తావేజు నెం.3749/1992 **ఒరిజినల్‌ను డి.10-10-2024న** ఒక కవరులో పెట్టుకుని జిరాక్సు కోసం పెదకాకాని సెంటర్‌కు వెళ్లిన సమయంలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

దస్తావేజు ఒరిజినల్స్ పోయినాయి

గుంటూరు జిల్లా గుంటూరు టౌన్ కృష్ణనగర్ లక్ష్మీ గణపతి టవర్స్, ఫ్లాట్ నెంబర్ 403, వాస్తవ్యులు **పోపూరి సత్యనారాయణ గారి భార్య పోపూరి బ్రహ్మేశ్వరమ్మ, డ.నెంబర్ 1094/1984లో డి.నెం. 454/2ఎ రు, య. 0-08 సెంట్లు 38 చ.గ. లు ఖాళీ స్థలం విక్రయ దస్తావేజు ఒరిజినల్** మా ఇంటి దగ్గర నుండి కృష్ణ నగర్ పార్కు దగ్గర జిరాక్స్ తీసుకునేందుకు వెళ్లే సమయంలో ఎక్కడో మార్గమధ్యంలో పోయినవి. **డ.నెం. 1094/1984 విక్రయ దస్తావేజు ఒరిజినల్ దొరికిన యెడల పై** అడ్రస్ కు, ఈ ఫోన్ **9492078704** నెంబర్ కు తెలియజేయగలరు.

ఎమ్మెల్యేపై నిరాధార ఆరోపణలు

విశాలాంధ్ర - కారంపూడి : మాచర్ల శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డిపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని, వాటిపై విచారణ చేసి నిజాలు తేల్చాలని మండల టిడిపి నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో వివారు మాట్లాడుతూ మేజర్ల మరమ్మతులలో కమీషన్లు తీసుకున్నారని ఆరోపణలు చేశారని, ఎమ్మెల్యే తన సొంత నిధులతో మరమ్మతులు పూర్తి చేశారన్నారు. మేజర్లను త్వరితగతిన పూర్తి చేసినందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యేపై చేసిన నిరాధార ఆరోపణలపై నిజాలు తేల్చాలని ముఖ్యమంత్రికి లేఖ రాసారన్నారు. తనపై వచ్చిన ఆరోపణలలో నిజాలు ఉంటే తనపై ఏచర్య అయినా తీసుకోవచ్చని రాశారన్నారు. గతంలో వందలో సంఖ్యలో గ్రానైట్‌లారీలు నియోజకవర్గం మీదుగా వెళ్లాయని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. నిరాధార ఆరోపణలు చేసేటప్పుడు నిజాలు తెలుసుకోవాలని వారు అన్నారు. ఈ సమావేశంలో కజ్జం సైదులు, పంగులూరి అంజయ్య, చప్పిడి రాము, మునుగోటి సత్యం, బాలకృష్ణ, మస్తాన్‌జాని పాల్గొన్నారు.

కార్యకర్తలకు భరోసా కల్పనే లక్ష్యం

విశాలాంధ్ర - కారంపూడి : టీడీపీ కార్యకర్తలకు భరోసా కల్పించే విధంగా సభ్యత్వం యిచ్చి వారికి భీమాను చేయిస్తున్నారని మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు సభ్యత్వం నమోదు చేయించుకున్న ప్రతి కార్యకర్తకు భీమా కల్పిస్తుందన్నారు. రాష్ట్రంలో మాచర్ల నియోజకవర్గం సభ్యత్వ నమోదులో ప్రథమ స్థానంలో ఉండాలని ఆయన నాయకులకు సూచించారు. పంగులూరి పుల్లయ్య, పంగు లూరి అంజయ్య, బొల్నేడి శ్రీను, కర్నా సైదారావు, గోళ్ల సురేష్‌యాదవ్, చప్పిడి రాము, బాలునాయక్ పాల్గొన్నారు.

శుద్ధి యంత్రం ఆవిష్కరణ

విశాలాంధ్ర - వినుకొండ: స్థానిక సిద్ధార్థ నగర్‌లో ఉన్న రాధా డిగ్రీ కళాశాలలో మంచినీటి శుద్ధి యంత్రం ఆవిష్కరణ కార్యక్రమం కళాశాల కరస్పాండెంట్ కాకుమాను వెంకట రాధాకృష్ణమూర్తి నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల సౌకర్యార్థం పానుగంటి కోటేశ్వరరావు మరియు సుశీల వారి ఆర్థిక సహాయంతో కళాశాల ఆవరణలో నీటి శుద్ధి యంత్రాన్ని ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పానుగంటి రామారావు, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ ఎస్.కె ఇస్మాయిల్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యం పట్ల నిర్వాహకులు కాకుమాను వెంకట రాధాకృష్ణమూర్తి శ్రద్ధ గురించి కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

గ్రామాన్ని సందర్శించిన అధికారులు

విశాలాంధ్ర-దుర్గి : మించాలపాడు గ్రామాన్ని శనివారం గురజాల ఆర్డీవో వి.మురళీకృష్ణ, డీఎల్ పీవో లక్ష్మణరావు, ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రామ్స్ జిల్లా నోడల్ ఆఫీసర్ టి.హనుమకుమార్ సందర్శించారు. గ్రామంలో నాలుగు డయేరియా కేసులు నమోద య్యాయని ఓ పత్రికలో వార్త రావడంతో అధికారులు స్పందించి గ్రామానికి విచ్చేశారు. ముటుకూరు పీహెచ్‌సి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ డి.నాగరాజు ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, రక్త నమూనాలు తీశారు. అవసరం మేరకు మందులను ఉచితంగా అందజేశారు. ఆరోగ్య సిబ్బంది గ్రామంలో ఇంటింటి సర్వే చేపట్టగా ఒక్క కేసు కూడా నమోదు కాలేదు. గ్రామంలో జరుగుతున్న వైద్య శిబిరాన్ని ఆర్డీవో పరిశీలించారు.

బ్రహ్మకుమారి సమాజ కార్యక్రమాలకు
సహాయ సహకారాలు అందిస్తా: ఎమ్మెల్యే

విశాలాంధ్ర - వినుకొండ : బ్రహ్మకుమారి సమాజ కార్యక్రమాలకు ఎల్లవేళలా తన పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో నిర్మించే ఆలయాలు, ధ్యానకేంద్రాల్లో అడుగుపెట్టే ప్రతిఒక్కరికీ సుఖం, శాంతి, ఆనందం, ఐశ్వర్యాలు అందాలని మనస్పూర్తిగా కోరుకుంటానని తెలిపారు. గుంటూరు అశోక్ నగర్ 5వ లైన్‌లోని ప్రజాహిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయంలో నూతన భవన నిర్మాణానికి శనివారం భూమిపూజ నిర్వహించారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్సీ ఏఎస్ రామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భవానీ అక్క తనలాంటి ఎంతోమందిని ప్రేమగా చూశారన్నారు. ఇక్కడ మంచి కేంద్రం ఉండాలని ఆమె సంకల్పం అన్నారు. అది నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అందరి సహకారం ఉంటే చాలా బావుంటుందని ఆకాంక్షించారు. ఈ మహాయజ్ఞంలో ఎవరు ఎంత ఎక్కువ భాగం తీసుకుంటే వారికి అంత ప్రయోజనం తప్పక ఉంటుందని తెలిపారు. అందుకోసం శివాలయంలో భాగం పంచుకోవడంతో పాటు పది మందిని ఇందులో భాగస్వామ్యం చేయడం రెండూ చాలా అవసరం అన్నారు. ఓం శాంతి బ్రహ్మకుమారి ప్రజాహిత విశ్వవిద్యాలయంలో తానొక శాశ్వతసభ్యుడని గుర్తు చేశారు. ఇక్కడ శాంతి, సంతోషం, ప్రేమ, జ్ఞానం వారు అందించడం అలానే పవిత్రత, సంతృప్తత అన్నీ ఈ శివాలయం నుంచి ప్రతిఒక్కరికి అందుతాయని విశ్వాసం వ్యక్తం చేశారు.

వైద్య మిత్రాల నిరసన

విశాలాంధ్ర - వినుకొండ : డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్య మిత్రాలు రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు శనివారం నల్ల బ్యాడ్జీలతో కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో తమ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు మాచర్ల బుజ్జి, కాకాని అప్పారావు మాట్లాడుతూ దశలవారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ముందుకు వెళ్తున్నామని, పథకంలో 18 సంవత్సరాల నుండి పనిచేస్తున్నామని చాలీచాలని జీతాలతో కుటుంబాన్ని పోషించుకుంటున్నామని, గత ప్రభుత్వం మమ్మల్ని మోసం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం మా డిమాండ్లను పరిష్కరిస్తుందని ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చెప్పిన విధంగా ఇప్పుడున్న పథకాన్ని హెల్త్ ఇన్సూరెన్స్ పథకంలోకి తీసుకెళ్తే నెలలో పనిచేస్తున్న వైద్యమిత్రాలు నష్టపోతారని వారికి సర్వీస్‌ని బట్టి కాంట్రాక్టు విధానంలోకి మార్చాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, కేడర్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 29వ తేదీ నుంచి నిరవధిక సమ్మెను కొనసాగిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలిగుండే హనుమంతరావు, మహేశ్వరి, నాగలక్ష్మి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఓటరు నమోదు శిబిరానికి విశేష స్పందన

విశాలాంధ్ర - వినుకొండ : ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు వినుకొండలో విశేష స్పందన లభిస్తోంది. శనివారం స్థానిక శివయ్య స్తూపం సెంటర్‌లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదుకు దరఖాస్తుల స్వీకరణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వచ్చే ఏడాది మార్చిలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సన్నాహకంగా ఓటరు జాబితాల తయారీకి ఈసీ ఆదేశాలు జారీ చేసింది. ఇందులో భాగంగా అర్హులైన వారి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. పార్టీ కార్యకర్తలంతా ఈ ప్రక్రియపై అవగాహన కల్పించి అర్హత ఉన్న వారందరినీ ఓటర్లుగా నమోదు చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయూబ్ ఖాన్, సౌదాగర్ జానీబాషా, పీవీ సురేష్ బాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీమ్ ఖాన్, పత్తి పూర్ణచంద్రరావు, గట్టుపల్లి శ్రీనివాసరావు, శివశక్తి మేనేజర్ జీవి రమణారావు, గోల్డ్ కరిమల్లా తదితరులు పాల్గొన్నారు.

మెప్మా బజార్ ప్రారంభం

విశాలాంధ్ర-తాడేపల్లి : పట్టణ పరిధిలోని కృష్ణాని గుడి వద్ద ఏర్పాటుచేసిన మెప్మా బజార్‌ను శనివారం మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ కంఠమనేని శకుంతల ప్రారంభించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(స్వయం సహాయక సంఘాలు) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెప్మా బజార్‌ను టీడీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు వల్లభనేని వెంకట్రావు, ఇతర టీడీపీ నాయకులు సందర్శించారు. ఈ బజారులో స్వయం సహాయక సంఘాలకు చెందిన మహిళలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌లోని చేతి ఉత్పత్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంటీఎంసీ అడిషనల్ కమిషనర్ కంఠమనేని శకుంతల మాట్లాడుతూ మహిళల్లో ఆర్థిక అక్షరాస్యతను పెంపొందించడానికి మెప్మా బజార్లు ఎంతో దోహదం చేస్తాయన్నారు. స్వయం సహాయక సంఘాలలోని మహిళలకు బ్యాంకుల ద్వారా అతి తక్కువ వడ్డీకి రుణాలను అందించడమే కాకుండా, ఉత్పత్తులను తయారు చేసి, మెప్మా బజార్ల ద్వారా విక్రయించి, లాభాలను సాధించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మేకా పుల్లారెడ్డి, కొర్రపాటి విజయకుమార్, నక్కా నవీన్ రాజా, పోతాబత్తుని శ్రీనివాసరావు, సలాం, తోట సాంబశివరావు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేత

విశాలాంధ్ర-దాచేపల్లి : సాగర్ సిమెంట్స్ గ్రూప్ ఫౌండర్ అండ్ చైర్మన్ సమ్మిడి వీరారెడ్డి 90వ జయంతి వేడుక సందర్భంగా గామాలపాడు ఆంధ్రా సిమెంట్స్ కర్మాగారం ప్రాంగణంలో శనివారం వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. దీనిలో భాగం గానే 90 మంది ఉద్యోగులు, కార్మి కులు రక్తదానం చేశారు. రాష్ట్ర వైద్య విధాన పరిషత్ నరసరావుపేట శాఖ వైద్యులు నీరజ్ రెడ్డి, సిబ్బంది క్రాంతి, నాగరాజు తదితరులు సేకరించారు. అదేవిధంగా దాచేపల్లి నగర పంచా యతీ సహ గ్రామీణ మండలంలో 10 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. వాటిలో గతేడాది పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులకు రూ. 4.5 లక్షల మేరకు సమ్మిడి వీరా రెడ్డి స్మారక ఉపకార వేతనాలు అంద జేశారు. అందులో ఒక్కో ప్రథమ స్థానానికి రూ. 20 వేలు, ఒక్కో ద్వితీయ స్థానానికి రూ. 15 వేలు, ఒక్కో తృతీయ స్థానానికి రూ. 10 వేలు చొప్పున ఇచ్చారు. ఇంకా అందరికీ మెమొంటోతో పాటు సర్టిఫికెట్లు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాగర్ సిమెంట్స్ గ్రూప్ ప్రెసిడెంట్ గణేష్, గామాలపాడు యూనిట్ హెడ్ సీహెచ్ సుబ్బారావు, సీనియర్ జనరల్ మేనేజర్ నరేందర్ రెడ్డి, హెచ్‌ఆర్ శంకర్ నారాయణ రెడ్డి, హెచ్‌ఆర్ సల హాదారు నాగేశ్వరరావు, సీఎస్ఓ కొండారెడ్డి, డాక్టర్ రమామైతో పాటు నవీన్ రెడ్డి, మనోజ్ కుమార్ రెడ్డి, లక్ష్మీ రెడ్డి, వర్మ, శ్రీనివాసరెడ్డి, రామకృష్ణ పాల్గొన్నారు. తొలుత సమ్మిడి వీరారెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

మరో రెండు అతిసార కేసులు నమోదు

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధి లోని అంజనీపురం కాలనీలో శనివారం మరో రెండు అతిసార కేసులు నమోదయ్యాయి. ఇక్కడ ఇద్దరు వ్యక్తులు మృతి చెందడంతో పాటు దాదాపు 20 మంది వాంతులు, విరేచనాలతో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన విషయం విధితమే. దాంతో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావుతో పాటు వైద్య ఆరోగ్య శాఖ యంత్రాంగం, సంబంధిత శాఖల అధికారులు, ఉద్యోగులు కాలనీని సందర్శించి నివారణ చర్యలు తీసుకున్నారు. తాగునీటి సరఫరాతో పాటు మెరుగైన పారిశుద్ధ్యం పనులు చేపట్టారు. వైద్య శిబిరం కొనసాగుతోంది. సిబ్బంది అంతా ఇంటింటికీ తిరిగి ప్రతిఒక్కరి ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకుంటున్నారు. తక్షణ నివారణ చర్యలు చేపట్టారు.

30న ఆలయంలో వేలం పాటలు

విశాలాంధ్ర-దాచేపల్లి : కృష్ణా నదీ తీరానున్న భట్రుపాలెంలోని శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి ఆలయంలో ఈ నెల 30న బహిరంగ వేలం పాటలు నిర్వహిస్తున్నట్లు దేవాదాయ శాఖ స్థానిక కార్యనిర్వహణాధికారి బుర్రి నెమలిరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటిలో కొబ్బరి కాయలు, పూజా సామాగ్రి, తలనీలాలు, లడ్డూ పాటలు ఉంటాయన్నారు. ఈ పాట గడువు నవంబర్ 3 నుంచి ఏడాది కాలం పాటు అమల్లో ఉంటుందని చెప్పారు. పూర్తి వివరాలకు సంబంధిత శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని కోరారు.

28న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర-అమరావతి : మండల పరిధిలోని గ్రామాల అభివృద్ధిపై ఈ నెల 28వ తేదిన ఉదయం 10 గంటలకు అమరావతి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో టి.పార్వతి శనివారం తెలిపారు. మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు మేకల హనుమంతరావు అధ్య క్షతన జరిగే సమావేశానికి సకాలంలో హాజరుకావాలని కోరారు.

CHANGE OF NAME

I, VIJAYALAXMI MALLIPADDI (Old Name), W/o. Mallipeddi Purnachandra Rao, Resident of Door No:1-36, Pedalanka Village, Bhattiprolu Mandal, Bapatla District - 522257, Andhra Pradesh. I have changed my name as MALLIPEDDI VIJAYALAKSHMI (New Name) W/o. Mallipeddi Purnachandra Rao. Hereafter my name is known as MALLIPEDDI VIJAYALAKSHMI (New Name) W/o. Mallipeddi Purnachandra Rao.

CHANGE OF NAME

I, POORNACHANDRA RAO MALLIPADDI (Old Name), S/o. (Late) Mallipeddi Radha Krishnaiah, Resident of Door No:1-36, Pedalanka Village, Bhattiprolu Mandal, Bapatla District - 522257, Andhra Pradesh. I have changed my name as Mallipeddi Purnachandra Rao (New Name) S/o. (Late) Mallipeddi Radha Krishnaiah. Hereafter my name is known as Mallipeddi Purnachandra Rao (New Name) S/o. (Late) Mallipeddi Radha Krishnaiah.

CHANGE OF NAME

I, SHAIK ABEED BASHA (Old Name), S/o. Shaik Yakoob, Resident of Door No:17-10-26, 7th Line, Anandapeta, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as SHAIK ABID BASHA (New Name) S/o. Shaik Yakoob. Hereafter my name is known as SHAIK ABID BASHA (New Name) S/o. Shaik Yakoob.

CHANGE OF NAME

I, SHAIK ABDUL WAHAB (Old Name), S/o. Shaik Baji, Resident of Door No:17-10-26, 7th Line, Anandapeta, Guntur, Guntur District - 522003, Andhra Pradesh. I have changed my name as SHAIK YAKOOB (New Name) S/o. Shaik Baji. Hereafter my name is known as SHAIK YAKOOB (New Name) S/o. Shaik Baji.

పరిపూర్ణ వ్యక్తిత్వానికి ఎన్‌సీసీ దోహదం

గుంటూరు గ్రూప్ కమాండర్ చంద్రశేఖర్

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: భారత సాయుధ దళాల యువ విభాగం, సైన్యం, నేవీ మరియు ఎయిర్ ఫోర్స్‌తో కూడిన ట్రై-సర్వీసెస్ ఆర్గనైజేషన్‌గా స్వచ్ఛంద ప్రాతిపదికన పాఠశాల, కళాశాల విద్యార్థులకు చిన్న ఆయుధాలు మరియు డ్రిల్‌లో ప్రాథమిక సైనిక శిక్షణ అందిస్తూ సమాజం పట్ల వారికి ఉన్న బాధ్యతను నెరవేర్చే విధంగా విద్యార్థిని విద్యార్థులకు ఒక క్రమశిక్షణ కరమైన జీవితాన్ని అలవర్చేందుకు నేషనల్ క్యాడెట్ కార్ప్స్ ఎంతో తోడ్పడుతుందని గుంటూరు గ్రూప్ కమాండర్ కల్నల్ ఎస్ఎం చంద్రశేఖర్ పేర్కొన్నారు. ఈనెల 16వ తేదీ నుండి 25వ తేదీ వరకు సికింద్రాబాద్ 13 డోగ్ర రెంజ్మెం ట్‌లో జరిగిన ఐ.జి.సి ఆర్.డి.సి క్యాంపుకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల నుండి 9 గ్రూపులకు చెందిన 520 మంది ఎన్.సి.సి క్యాడెట్లు పాల్గొన్నారు. ఈ క్యాంప్ గుంటూరు నుండి 54 మంది ఎన్.సి.సి క్యాడెట్లు పాల్గొని ప్రతిభ కనబరిచి 33 మంది నవంబర్ 17న జరిగే ప్రీ ఆర్‌డీసీ సెలక్షన్ క్యాంపుకు ఎన్నికై గుంటూరు తిరిగి వచ్చిన సందర్భంగా స్థానిక గుంటూరు రైల్వే స్టేషన్లో వారికి అభినందనలు తెలియజేస్తూ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కల్నల్ ఎస్.ఎం చంద్రశేఖర్, కమాం డింగ్ ఆఫీసర్ కల్నల్ సి.ఎస్ సిద్ధు, లెఫ్టినెంట్ కల్నల్ దీపక్ కుమార్ శర్మ పాలొని మీడియాతో మాట్లాడారు. అనంతరం అత్యంత ప్రతిభ కనపరిచి తరువాత క్యాంపునకు ఎన్నికైన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. 25 ఆంధ్ర బెటాలియన్ సుబేదార్ మేజర్ విజయ్ మోహితి, ట్రైనింగ్ జేసివో సుబేదార్ దేవరాజ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొప్పర్రులో గ్రామ సభ

విశాలాంధ్ర-పెదనందిపాడు : మండల పరిధిలోని కొప్పర్రు గ్రామంలో తహశీల్దార్ శంకర్‌బాబు శనివారం గ్రామ సభ నిర్వహించారు. సభలో రీ సర్వేతో ప్రజలకు ఎదురైన ఇబ్బందులపై అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఐ సాహితి, సర్వేయర్ శ్రీనివాసరావు, వీఆర్వో కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నాల్గోసారి 'డైమండ్' అవార్డు పొందిన

లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్-2024 సంవత్సరానికి లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వరుసగా నాల్గోవ సంవత్సరం 'డైమండ్' అవార్డును సాధించిం నందుకు గర్వంగా ఉందని లలిత గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పీవీ రాఘవశర్మ అన్నారు. పక్షవాతం రోగులకు ఉత్తమ చికిత్స అందించడం వలన ఈ అవార్డును వరల్డ్ స్ట్రోక్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూ ఎస్ఓ) ఏంజిల్స్ ఇనిషియేటీవ్ ద్వారా వరించిందన్నారు. ఈ నెల 23వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అబుదాబీ లోని క్లీవ్‌ల్యాండ్ క్లినిక్‌లో జరిగిన 16వ వరల్డ్ స్ట్రోక్ కాంగ్రెస్-2024లో లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ న్యూరో సైన్స్ హెచ్ఓడీ డాక్టర్ పి.విజయ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ విజయ రికరెంట్ బ్రెయిన్ స్ట్రోక్‌లకు గల కారణాలపై పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఈ పరిశోధనలో 25 శాతం మందికి రెండవ లేదా మూడవ సారి పక్షవాతం సంభవిస్తున్నట్లు ఈ సెమినార్‌లో తెలిపారు. జీవితాంతం

పట్టణ వైద్యులు హర్షం

తీసుకోవాల్సిన యాంటీథ్రాంబోటిక్ ఔషధాలను మానివేయడమే ప్రధాన కారణమని పేర్కొన్నారు. ధూమ పానం, మద్యపానం మానలేకపో వడం, రక్తపోటు, రక్తంలో చక్కెర స్థాయి లను నియంత్రించకపో వటం ఇతర ప్రధాన కారణాలని తెలిపారు. భారతీయులలో 60శాతం మంది స్ట్రోక్‌లకు కారణమైన ఇంట్రాక్రానియల్ అథెరోస్క్లెరోటిక్ డిసీజ్(ఐసీఏడీ)మూడవ కారణమని డాక్టర్ విజయ వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన వరల్డ్ స్ట్రోక్ కేంద్రాలలో లలితా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఒకటని డాక్టర్ విజయ పేర్కొన్నారు. వరుసగా నాల్గోవసారి డాక్టర్ విజయ 'డైమండ్' అవార్డు పొందటం వలన పట్టణం లోని వైద్యులు హర్షం వ్యక్తంచేశారు.

దంత శుభ్రతతోనే ఆరోగ్యానికి భద్రత

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : దంత శుభ్రత తోనే మన ఆరోగ్యానికి రక్షణ, భద్రత అని సిరి దంత వైద్యశాల వైద్యు లు పేర్కొన్నారు. రోజు లో కనీసం రెండు సార్లు భోజనానికి ముందు దంతాలను శుభ్రం చేసుకుంటే రోగాలు దరిచేరవని అన్నారు. ఈ మేరకు శుక్రవారం 'హెల్దీ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్'లో భాగంగా శ్రీచైతన్య టెక్నో స్కూల్ ఏజీఎం నూతలపాటి అంజయ్య ఆధ్వర్యంలో స్థానిక బాపట్ల పట్టణంలో ఉన్న శ్రీచైతన్య టెక్నో స్కూల్ నందు ఆర్ఐ అప్పాజీ, సీఓ గోపీ, రంగారావు, సిరి దంత వైద్యశాల సహకారంతో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ నిమిత్తం తమ పాఠశాలలో దంత, జనరల్ వైద్య పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల ప్రిన్సిపల్ ఎన్‌వీ మాధురి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్స్ అజయ్, రవికుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీవీసీ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు జాతీయ స్థాయి గుర్తింపు

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: వడ్లమూడిలో గల ధూళిపాళ్ళ వీరయ్య చౌదరి మెమోరియల్ ట్రస్ట్ వారి డివిసి హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కి ఢిల్లీకి చెందిన నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఆఫ్ హాస్పిటల్స్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ వంటి జాతీయ స్థాయి సమస్త పూర్తిస్థాయి గుర్తింపు వచ్చిందని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ళ జ్యోతిర్మయి అన్నారు. పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ తక్కువ ఖర్చుతో ప్రపంచ స్థాయి వైద్యం అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్న డివిసి హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌కు ఈ గుర్తింపు ఆనందంగా ఉందన్నారు. కార్డియాలజీ, న్యూరాలజీ, నెఫ్రాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ సేవలతో పాటు హాస్పిటల్లో ఉన్న విభాగాలన్నిటికీ ఒకేసారి గుర్తింపు రావడం సంతోషకరంగా ఉందని జ్యోతిర్మయి వెల్లడించారు. నేషనల్ అక్రిడేషన్ బోర్డ్ ఆఫ్ హాస్పిటల్ అండ్ హెల్త్ కేర్ ప్రొవైడర్ గుర్తింపు రావడానికి సహకరించిన చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్, సహచర డైరెక్టర్స్, కన్సల్టెంట్ డాక్టర్స్, పారామెడికల్ నర్సింగ్ టెక్నికల్ మరియు పరిపాలన సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రెంటచింతల: స్థానిక ప్రధాన రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. రెంటచింతల వాసియైన చిరుమామిళ్ల లింగయ్య(59) వ్యక్తిగత పనిపై రెంటచింతల నుంచి గురజాల వైపుకు మోటార్ సైకిల్ పై రాత్రి 9 గంటల సమయంలో బయలుదేరగా హోసన్నా మందిరం సమీపంలో మోటార్ వాహనం అదుపుతప్పి పక్కనున్న మట్టి కుప్ప పైకి ఎక్కి పడటంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. వ్యక్తి ప్రమాదానికి గురయ్యాడన్న సమాచారంతో పోలీసులు వెంటనే అతనిని మెరుగైన చికిత్సకై పిడుగురాళ్లకు తరలించగా మార్గ మధ్యలో మృతి చెందాడు. మృతునికి భార్య సుజాత, ఇద్దరు సంతానం.

అబ్బురపరచిన ఇంద్రజాల ప్రదర్శనలు

విశాలాంధ్ర-తాడేపల్లి : మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం ఆధ్వర్యంలో తాడేపల్లి నెహ్రూ సెంటర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఆర్.ఆదినారాయణ బృందంతో జరిగిన ఇంద్రజాల ప్రదర్శన విద్యార్థులు, ఉపాధ్యాయులను అబ్బురపరచింది. విద్యార్థులు కనురెప్ప వాలకుండా ఆకట్టుకున్నాయి. రెండున్నర గంటల పాటు విద్యార్థులను ప్రదర్శనలు సంబరమాచర్యాలతో ముంచెత్తాయి. ఓ యువతిని ఇనుపపెట్టెలో బంధించి, పెట్టుకున్నా రంధ్రాల ద్వారా కత్తులతో పొడిచి, మరలా అదే పెట్టెను అందరి ముందు తెరచి ఎటువంటి గాయాలు లేకుండా యువతిని బయటకు తీయటం వందలాది మంది విద్యార్థులను ఆశ్చర్యచకితులను చేసింది. యుద్ధాలు వద్దంటూ సందేశమిస్తూ శాంతికపోతాలను ఖాళీ పెట్టెలో నుంచి తీయడం చూసి ఆశ్చర్యపోవటం అక్కడున్న వారందరి వంతైంది. మంత్రాలు తంత్రాలు లాంటివి సమాజంలో ఏమీ లేవని మంగళగిరి తాడేపల్లి బాలోత్సవం కోశాధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందించారు.

వార్డులను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-తెనాలి : పట్టణం లోని 16,27, 29,30,32వ వార్డులను తెనాలి మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న శనివారం పరిశీలించారు. వార్డులలోని ప్రజలను శానిటేషన్ పనుల గురించి వాళ్ళ సమస్యల గురించి అడిగి తెలుసుకు న్నారు. వెంటనే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. పందుల పెంపకదారుల వద్దకు వెళ్ళి వార్డుల్లో ఉన్న పందులను తక్షణమే తరలించవలసిందిగా ఆదేశాలను ఇచ్చి తగు జాగ్రత్తలు చెప్పారు. మురుగు కాల్వలను పరిశీలించి నీటి పారుదలపై తీసుకోవలసిన జాగ్రత్తలను, సూచనలు చేశారు. మురుగు నీరు రోడ్లపై ప్రవహించడంతో పేరుకుపోయిన మురుగును తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. అన్ని ప్రాంతాలలో బ్లీచింగ్ చల్లించి దోమలు నివారణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రబలుతున్న విష జ్వరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎద్దైనా సూచనలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించాలని, అవసరమైతే ఆరోగ్య అధికాలరుల సహకారం తీసుకోవాలని చెప్పారు. నీటిని వేడి చేసుకుని తాగాలని, వీలైనంత వరకు రోడ్లపై పదార్థాలను తినరాదని, చట్టుప్రక్కల ప్రదేశాలలో నీటిని నిల్వ ఉంచరాదని పట్టణ ప్రజలకు సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ ప్రకటన

నా పేరు గోపు అంజమ్మ, భర్త : గోపు వీరబ్రహ్మాం, వయస్సు 46 సం॥లు, డోర్ నెం.133-13-3741, ఫ్లాట్ నెం.53, యస్‌యస్‌వి హోమ్స్, 3వ ఫ్లోర్, సోమేపల్లి హౌసింగ్ కాలనీ, రెడ్డిపాలెం, ఇన్నర్‌రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, నా ఆధార్ నెం. 971618747559, నా పాస్‌పోర్ట్ నెం. Y4601752. ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా భర్త పాస్‌పోర్ట్ నెం. J3451968 లో నా పేరు గోపు వీర అంజమ్మగా పొరపాటున ముద్రించడం జరిగింది. కావున గోపు అంజమ్మగా యావన్మందికి తెలియజేయటం జరిగింది.

ఇట్లు : గోపు అంజమ్మ, భర్త : గోపు వీరబ్రహ్మాం

Protium

ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

(పూర్వం గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్‌గా తెలిసినది)

రిజిస్టర్డ్ ఆఫీస్: నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి) బి-2, ఏడవ అంతస్తు, పహడి గ్రామం, ది వెస్ట్రన్ ఎక్స్‌ప్రెస్ హైవే మీదుగా, కమా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గొరెగావ్ (ఇ), ముంబై, మహారాష్ట్ర-400063

బ్రాంచ్ ఆఫీస్: 59, జి కె డి నగర్, పప్పానైకెపలాయం, కోయంబత్తూరు, తమిళనాడు

స్థిర ఆస్తుల విక్రయానికి అమ్మకపు ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం నోటీసు. సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులను ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి (ఇకమీదట ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ అని చదువుకునేది) లాంఛనంగా స్వాధీనంలోకి తీసుకోవడమైనదని ఇందుమూలంగా సాధారణ ప్రజానీకం మరియు ప్రత్యేకించి రుణగ్రహీత/సహ-రుణగ్రహీత/తనఖాదారు(లు)కు నోటీసు ఇవ్వడమైనది. సదరు హామీగా పెట్టబడిన ఆస్తులను "ఎచ్చట ఉన్నది ఉన్నట్లు", "ఏముంటే అది" మరియు "అచ్చట ఉన్నది ఏమైనా" ప్రాతిపదికపై ఇ-వేలం ద్వారా విక్రయించబడునని తెలియజేయడమైనది. మేము వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net ద్వారా బహిరంగ ఇ-వేలం నిర్వహించెదమని సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

1. రుణఖాతా సంఖ్య 2. రుణగ్రహీత, సహ-రుణగ్రహీత పేరు, 3. తనఖాదారులు	4. డిమాండ్ నోటీసు తేదీ 5. సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు ప్రకారం మొత్తం బకాయి 6. లాంచన౹పాయ స్వాధీనత తేదీ అక్టోబరు 19, 2024 నాటికి బకాయి	8. ఆస్తి/ఆస్తుల యొక్క వివరాలు	9. రిజర్వు ధర 10. ధరావత్తు సొమ్ము డిపాజిట్ 11. బిడ్ పెంపుదల మొత్తం (రూ.లలో)	12. ఇ-వేలం తేదీ మరియు సమయం 13. ఇఎండి సమర్పణకు చివరి తేదీ 14. ఆస్తి తనిఖీ తేదీ
1. GS032LAP1327357 2. (ఎ) సత్యసాయి మెటల్ స్టోర్స్ (బి) సత్యవాణి బూరెళ్ల, (సి) బూరెళ్ల ఆకాష్ కుమార్, (డి) బూరెళ్ల యువరత్న సాగర్ అందరి చిరునామా: - డోర్ నెం 24 8 19, బ్రాహ్మణ వీధి, పొన్నూరు, గుంటూరు, పొన్నూరు, ఆంధ్ర ప్రదేశ్ - 522124. ఇంకా డోర్ నెం 24 8 19, బ్రాహ్మణ వీధి, పొన్నూరు, గుంటూరు, పొన్నూరు, ఆంధ్ర ప్రదేశ్ - 522124 వద్ద.	4. తేదీ: 19-జూన్-24 5. ఈ నోటీసు తేదీ నుండి 30 రోజుల చట్టబద్ధమైన వ్యవధిలోగా చెల్లింపు పరిపూర్ణమయ్యేవరకు మా నోటీసులో డిమాండ్ చేసినట్లుగా ఇతర చార్జీలతో జూన్ 13, 2024 నుండి 18% భవిష్యత్తు వడ్డీతో జూన్ 12, 2024 నాటికి రూ. 5128859.11/- (యాభై ఒక్క లక్షల ఇరవై ఎనిమిది వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయల పదకొండు పైసలు మాత్రమే) 6. 19-సెప్టెంబరు-2024 7. అక్టోబరు 26, 2024 నాటికి రూ.5124547.13/- (యాభై ఒక్క లక్షల ఇరవైనాలుగు వేల ఐదువందల నలభై ఏడు రూపాయల పదమూడు పైసలు మాత్రమే)	8. గుంటూరు జిల్లా, పిన్‌కోడ్: 522 124, పొన్నూరు మున్సిపాలిటీ ఎస్.నం. 380/5 మరియు పొన్నూరు ఎస్.ఆర్.ఓ పరిధిలో వార్డ్ నం.15, పన్ను రశీదు ప్రకారం డి.నం.24 నందు 119 చదరపు గజాలు లేదా 99.499 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించబడిన డోర్ నం.24-8-19, అసెస్‌మెంట్ నం. 1025002849 ఆధారంగా జి+2 అంతస్తులు కలిగియున్న ఆర్‌సిసి పైకప్పు నివాసిత భవనం. హద్దులు: తూర్పు: మున్సిపల్ రోడ్డు, -17-0 అ॥లు, దక్షిణం: ఈ ఆస్తి మరియు పి/ఓ. గంజాం పద్మావతి ఆస్తి మధ్య ఉమ్మడి గోడ-63-0 అ॥లు, పడమర: మున్సిపల్ రోడ్డు, 17-0 అ॥లు, ఉత్తరం: మున్సిపల్ రోడ్డు-63-0 అ॥లు.	9. 56,00,000/- (యాభై ఆరు లక్షల రూపాయలు మాత్రమే) 10. రూ.5,60,000/- (ఐదు లక్షల అరవైవేల రూపాయలు మాత్రమే) 11. (బిడ్ పెంపుదల మొత్తం: రూ.5,000/-	12. 28-నవంబరు-24 ఉదయం 11:00 గం. నుండి మ॥ 2:00 గం.లు (ప్రతిసారీ 5 నిమిషాల అపరిమిత పొడిగింపుతో) 13. 27-నవంబరు-24 సా॥ 5:00 గం.వరకు. 14. 20-నవంబరు2024 ఉదయం 11:00 గం. నుండి సా॥ 5:00 గం.ల మధ్య

1. వివరాల కొరకు వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net & https://protium.co.in లను సందర్శించవలసిందిగా ఆసక్తిగల వ్యక్తులు/ బిడ్డర్లను కోరడమైనది. ఇ-వేలం వివరాలు, సహాయం, ప్రక్రియ మరియు ఆన్‌లైన్ పై శిక్షణ కొరకు దయచేసి ఔత్సాహిక బిడ్డర్లు ఎం/ఎస్. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్; శ్రీ రామ్ శర్మ, సంప్రదించు నం: 079-35022182/079-35022182 ను దయచేసి సంప్రదించగలరు. email id : ramprasad@auctiontiger.net , support@auctiontiger.net

2. ఇ-వేలంలో పాల్గొనేందుకు నిబంధనలు మరియు షరతులపై మరిన్ని వివరాల కోసం దయచేసి https://sarfaesi.auctiontig.net & https://protium.co.in ని సందర్శించండి.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) & నిబంధన 9(1) కింద ఇది చట్టబద్ధ 30రోజుల విక్రయ నోటీసు కూడా.

తేదీ:27-10-2024, ప్రదేశం: గుంటూరు, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి, ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్

సభ్యత్వ నమోదు ప్రారంభం

విశాలాంధ్ర-గుంటూరు సిటీ: తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు, పునరుద్ధరణ కార్యక్రమాన్ని శనివారం స్థానిక అమరావతి రోడ్ లోని భారత్ పేట మెయిన్ రోడ్డులో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రారంభించి, పార్టీ నేతలకు సభ్యత్వ పునరుద్ధరణ చేశారు. చంద్రబాబు నాయుడు అంటేనే విజనరి గల నాయకుడు అని, అటువంటి నాయకుని నాయకత్వంలో నడిచేందుకు ప్రతి ఒక్కరు టిడిపి సభ్యత్వం పొందాలని ప్రజలకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మద్దిరాల మ్యాని, తెలగతోటి సుధీర్, మార్క్ చింతకాయల వెంకట సాయి తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి వెండి మకర తోరణం

విశాలాంధ్ర-దాచేపల్లి : శ్రీ వీర్ల అంకమ్మ తల్లికి రూ.10 లక్షలతో 10 కిలోల వెండి మకర తోరణాన్ని దేవరశెట్టి రోజా నాగేశ్వరరావు, గౌరీ లక్ష్మీ దంపతులు చేయించి శనివారం ఆలయానికి బహుకరించారు. రానున్న కార్తీకమాసం నాడు అమ్మవారికి అలంకరించనున్నారు. తొలుత ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా వంటల కాశీరాం, విజయలక్ష్మి దంపతులు 100 ప్లాస్టిక్ కుర్చీలను అమ్మవారి ఆలయానికి బహుకరించారు.

యువజనోత్సవాల ఓవరాల్ ఛాంపియన్ హిందూ కళాశాల

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న అంతర కళాశాలల యువజన ఉత్సవాలలో ఓవరాల్ ఛాంపియన్‌గా గుంటూరులోని హిందూ కళాశాల నిలిచింది. రన్నర్ స్థానాన్ని యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సొంతం చేసుకుంది. విజేతలకు యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య కె.గంగాధర రావు, రెక్టర్ ఆచార్య కె.రత్నషీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, యువజనోత్సవాల కో ఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్, అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఆచార్య పి.జాన్సన్, సైన్స్, ఆర్ట్స్ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య కె.వీరయ్య, ఆచార్య సిహెచ్ స్వరూప రాణి, ప్రత్యేక అతిథులు సినీ హీరో సయ్యద్ సోహేల్ ర్యాన్, బిగ్ బాస్ షో నటులు సత్యలు ట్రోఫీలు అందజేశారు.

హృద్రోగస్తుడికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ కార్యకర్త అయిన హార్ట్ పేషంట్‌కి శనివారం మారుతీ ఫౌండేషన్ చైర్మన్ జంగాల సాంబశివరావు తరపున వారి కుమారుడు మారుతీ ఫౌండేషన్ వైస్ చైర్మన్ జంగాల వెంకటేష్ రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఉండవల్లి అంబేద్కర్ నగర్‌లోని టీడీపీ కార్యకర్త కూరపాటి సురేష్ గుండె సమస్యతో విజయవాడలో చికిత్స పొందుతున్నారు. టీడీపీ తెలుగు యువత గుంటూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జంగాల వెంకటేష్ విజయ వాడలోని హాస్పిటల్‌కి వెళ్లి పరామర్శించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. టీడీపీ నాయకులు దొప్పలపూడి జ్యోతి బసు, దేవర భార్గవ, కూరపాటి క్రాంతి ఉన్నారు.

ఓటు నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-రెంటచింతల : ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో పట్టభద్రులు ఓటు నమోదు చేయించుకోవాలని తహశీల్దార్ కె.నగేష్ తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలు త్వరలో జరగనున్న నేపథ్యంలో పట్టభద్రులైన ప్రతిఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు.

ముగిసిన ఎన్ఐఆర్ఎఫ్ ఎక్స్‌పర్ట్ కమిటీ పర్యటన

విశాలాంధ్ర-మంగళగిరి : ఆచార్య నాగార్జున యూనివర్సి టీలో ఎన్ఐఆర్ ఎఫ్ ఎక్స్‌పర్ట్ కమిటీ పర్యటన శనివా రంతో ముగిసింది. కమిటీ సభ్యులు ఐక్యూఏసి, లైబ్రరీ, హెర్బల్ గార్డెన్, బొటానికల్ గార్డెన్, ఇంక్యుబేషన్ సెంటర్, వెజిటేబుల్ గార్డెన్లను సందర్శించారు. లైబ్రరీలో ఆన్‌లైన్ జర్నల్స్ పరిశోధకులకు ఏ విధంగా యాక్సిస్బిలిటీ ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. ఐక్యూఏసీ, నాక్ ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకులు పొందేందుకు ఇచ్చిన నివేదికలను పరిశీలించారు. ఆ నివేదిక ఆధారంగా వర్సిటీ అధికారులకు పలు సూచనలు చేశారు. జాతీయ, అంతర్జాతీయ పరిశోధన ప్రాజెక్టులు పొందాలని, అవకాశాలు రెట్టింపు చేసుకోవాలన్నారు. అధ్యాపకులు పరిశోధకులతో ఇంటర్ డిసిప్లినరీ పరిశోధనల వైపు అడుగులు వేయాలని సూచించారు. తద్వారా ఇంటర్ డిసిప్లినరీలో అంతర్జాతీయంగా స్కోప్ ఉంటుందని సూచించారు. శాస్త్ర సాంకేతిక రంగాల వైపు విద్యార్థులను పయనింప చేయాలని అందుకు అనుగుణంగా దృష్టి సారించాలని సూచించారు. విద్యార్థుల ప్రవేశాలతో పాటు వారికి ఉన్న ఉద్యోగ అవకాశాలను కూడా ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని పేర్కొన్నారు. పర్యటన అనంతరం ఉపకులపతి ఆచార్య కె.గంగాధర రావు, రెక్టర్ ఆచార్య కె.రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం, ఐక్యుఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణసత్య, ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ గోపీ కృష్ణ, డాక్టర్ చంద్రమౌళి, ర్యాంకుల విభాగం కోఆర్డినేటర్ డాక్టర్ పి.రవి తదితరులు కమిటీ సభ్యులతో సమావేశమయ్యారు.

జాతీయ పోటీలకు విద్యార్థిని ఎంపిక

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఈ నెల 23 నుంచి 25 వరకు నంద్యాల డీఎస్ఏ స్టేడియంలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి ఫెన్సింగ్ పోటీలలో గుంటూరు పాత బస్టాండ్ సెంటర్‌లోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయి ఆటల పోటీలకు ఎన్నికవ్వటం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుని వసుంధర దేవి అన్నారు. పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న విద్యార్థిని వి.సూర్య రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని, జాతీయస్థాయి పోటీలలో పాల్గొనడానికి అర్హత సాధించిన సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుని, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుని వసుందర దేవి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అన్ని రంగాలలో ముందంజలో ఉంటారని, క్రీడలలో ప్రోత్సహించడం ద్వారా వీరి భవిష్యత్తుకు బంగారు బాట వేయడమేనని అన్నారు. పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శాంతి మాట్లాడుతూ త్వరలో జమ్మూకాశ్మీర్‌లో జరగబోయే జాతీయ స్థాయి పోటీలలో తమ విద్యార్థి పాల్గొనడం ఎంతో అభినందనీయమని అన్నారు. తమ విద్యార్థులను ప్రోత్సహించి పోటీలకు పంపుతున్న ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఎం.రవికు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

నేడు వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం

విశాలాంధ్ర-దుగ్గిరాల : బీపీ కళ్యాణమండపంలో ఈ నెల 27వ తేదిన ఉదయం 11 గంటలకు జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాబోతు ఈశ్వరరావు పిలుపునిచ్చారు. స్థానిక లూథరన్ చర్చ్ వద్ద శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర గౌరవా ధ్యక్షులు జల్లి విల్సన్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్, వ్యవ సాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సీహెచ్ కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఆర్.వెంకట్రావ్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య హాజరై మాట్లాడతా రని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేయాలని, 200 రోజులు పనులు కల్పించాలని, వేతనం రూ.600లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు ఉన్న వారందరికీ పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామీణ కష్ట జీవుల హక్కుల సాధన కోసం, ఇళ్ల స్థలాల కోసం, సామాజిక పెన్షన్ల కోసం కార్మిక సంఘం నిరంతరం పోరాడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు యార్లగడ్డ శివయ్య, సిహెచ్ రాజశేఖర్, పులివర్తి కోటేశ్వరరావు, సిహెచ్ రమేష్ బాబు, విజయ్ కుమార్, ప్రేమ్‌చంద్ పాల్గొన్నారు.

అనుమతి లేకుండా బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర-అమరావతి : అనుమతులేని బాణాసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని అమరావతి సీఐ మాకినేని శ్రీనివాసరావు అన్నారు. అమరావతిలో శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనుమతి లేకుండా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచిన, లైసెన్స్ లేని దుకాణాలు ఏర్పాటు చేసిన కఠినంగా శిక్షించడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు

విశాలాంధ్ర-తెనాలి : గుంటూరు జిల్లా స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 68వ రాష్ట్రస్థాయి హాండ్‌బాల్ పోటీలు తెనాలి డీఎస్ఏ స్టేడియంలో కోలాహలంగా ప్రారంభమయ్యాయి. శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. లిడ్‌కాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శాప్ ఛైర్మన్ రవినాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో క్రీడాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని, 2027 నేషనల్ గేమ్స్ ఆంధ్రప్రదేశ్‌లో నిర్వహించే దిశగా ముఖ్యమంత్రి నారాచంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని క్రీడా ప్రాంగణాలు స్థానికుల సహకా రంతో అన్ని వయస్సుల వారికి అందు బాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటు న్నామని చెప్పారు. జాతీయస్థాయిలో మెడల్స్ సాధించిన క్రీడాకారులకు ఉద్యోగ అవకా శాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటు న్నట్లు చెప్పారు. మాణిక్యారావు మాట్లాడుతూ క్రీడాకారుల వలన రాష్ట్ర, దేశ ఖ్యాతి పెరుగు తుందని అందరూ ఆ స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో తెనాలి ఉప విద్యాశాఖాధికారి శాంతకుమారి, గుంటూరు జిల్లా క్రీడాభివృద్ధి అధికారి నరశింహారెడ్డి, మండల విద్యాశాఖాధికారులు లక్ష్మీనారా యణ, జయంతిబాబు, జిల్లా ఎస్‌జిఎఫ్ సెక్రటరి యం.రవి, రాష్ట్ర వ్యాయమ ఉపా ధ్యాయ గౌరవాధ్యక్షులు బి.కరీముల్లారావు చౌదరి, జిల్లా వ్యాయమ ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు సిహెచ్.వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-పెద కాకాని: తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని శనివారం పెదకాకానిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్థానిక శాసనసభ్యులు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ సభ్యత్వం రూ.100లని, శాశ్వత సభ్యత్వం లక్ష రూపాయలని తెలిపారు. కార్యకర్తలకు ఈ కార్యక్రమం గతంలో ఎంతో ఉపయోగపడిందని తెలిపారు. గతంలో ప్రమాదవశాత్తు బీమా పథకం రూ.2 లక్షలు ఉంటే నేడు రూ.5 లక్షలకు పెంచారని, ప్రతి కార్యకర్త తప్పనిసరిగా సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, గ్రామ అధ్యక్షులు మల్లికార్జునరావు, డాక్టర్ శివాజీ, కాజా, అంకమ్మరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లోనూ భాగస్వామ్యం కావాలి

విశాలాంధ్ర-ఈపూరు : విద్యతో పాటు క్రీడలు కూడా మనలో భాగస్వామ్యం అయినప్పుడు పరిపూర్ణత గల మనిషిగా అభివృద్ధి చెందుతారని ధనలక్ష్మి వ్యాయామ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు అన్నారు. మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాలలో ఎంపీఈడి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి ఎన్.సత్యనారాయణ నాయక్ అచ్చంపేట గురుకుల పాఠశాలలో జరిగిన రెజ్లింగ్ పోటీలలో పాల్గొని విజయం సాధించి ఈ నెల అనంతపురం జిల్లా కళ్యాణదుర్గంలో జరిగే రాష్ట్రస్థాయి 74 కేజీల కేటగిరి రెజ్లింగ్ పోటీలకు పల్నాడు జిల్లా తరపున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చుండు వెంకటరావు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని ఇచ్చి ఎలా మెరుగుపరుస్తుందో అదేవిధంగా క్రీడలు కూడా మన జీవితానికి ఎన్నో పాఠాలు నేర్పిస్తాయన్నారు. అనంతరం రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన తమ కళాశాల విద్యార్థి సత్యనారాయణ నాయక్‌ను కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్.బలరాం నాయక్, ఎం.దాసు, సిహెచ్ అరవింద్, వంశీ అభినందించారు.

వరద బాధితులకు సరకులు పంపిణీ

విశాలాంధ్ర-తాడేపల్లి : డోలాస్ నగర్‌లో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ ఆధ్వర్యంలో 900 వరద బాధిత కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. 10 కేజీల బియ్యం, 1 కేజీ కందిపప్పు, 1 కెజీ గోదమ పిండి, 1 కేజీ పంచాదార, కారం, పసుపు, సబ్బులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సూపిరియర్ సిస్టర్ ఉదయ, చాలీష్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.లత, కరుణాలయ సిస్టర్ మనీషా, సిస్టర్ రూబీ, సిస్టర్ వసుంధర, పోతురాజు, కార్తీక్, నాగమణి, విజయ్‌లక్ష్మి, సుకన్య, నాగలక్ష్మి, ప్రియా, ఫాతిమా తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఆర్థిక పరిపుష్టికి ప్రభుత్వం చేయూత

విశాలాంధ్ర-పొన్నూరు : పురపాలక సంఘంలో శనివారం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను కమిషనర్ రమేష్ బాబు ప్రారంభించారు. మహిళా సమాఖ్య సంఘాల సభ్యులు కుటీర పరిశ్రమలుగా ఏర్పడి వివిధ రకాల ఉత్పత్తులను ఏర్పాటుచేసిన ప్రదర్శనను తిలకించారు. ప్రభుత్వం అందించే వడ్డీ లేని రుణాలను ఉపయోగించుకొని స్వయంశక్తితో ఎదిగి స్త్రీ సాధికారతను సాధించుకున్నప్పుడే సమాజం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు.

వరద బాధితులకు అండగా

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నగరంలో వచ్చిన వరదలకు ఎంతోమంది పేదవర్గాలు తీవ్రస్థాయిలో నష్టపోవటం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవటంతో పాటు ఆర్థిక సహాయం చేశారని అలాగే పలు స్వచ్ఛంద సేవా సంస్థలు కుడా ముందుకు రావటం జరిగింది ఇప్పటికి కొందరు ముందుకు వస్తున్నారని దానిలో భాగంగా అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలలు, ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయం అందించటం అభినందనీయం అని సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శనివారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో అన్ ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో విజయవాడ సింగ్ నగర్, వాంబే కాలనీ, ప్రకాష్ నగర్ తదితర ప్రాంతాలలో వరద బీభత్సం వలన నష్టపోయిన చిన్న బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు, ఉపాధ్యాయులకు ఆర్థిక సహాయం అందించారు.దీనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే బొండా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో సమర్థవంతంగా వరద బాధితులకు తగు సహాయక చర్యలు చేపట్టారన్నారు. ఈ కార్యక్రమంలో రాజు డేవిడ్ రాష్ట్ర అధ్యక్షులు, వేల్పుల సుదర్శన్, ఉమామహేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు, ట్రెజరర్. దీపిక రెడ్డి, జాయింట్ కార్యదర్శి. అంజద్ అలీ బేగ్ రాష్ట్ర కార్యవర్గం తదితరులు హాజరయ్యారు.

అమ్రితసాయిలో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్.

విశాలాంధ్ర-కంచికచర్ల : అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హైదరాబాద్ కు చెందిన స్కీనేడర్ ఎలక్ట్రికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ లో ఉద్యోగాలు సాధించారని ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. శశిధర్ తెలిపారు. కంపెనీ హెచ్ ఆర్ ప్రతినిధులు కళాశాల బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు రాతపరీక్ష, గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ మరియు హెచ్ ఆర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీరిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి న 25 మంది విద్యార్థులను కంపెనీ తరుపున అసోసియేట్ఇంజనీర్స్ గా 2.4 లక్షల వార్షిక వేతనం తో ఎంపిక చేసి వారికి నియామక ఉత్తర్వులు అంద చేసారు. ఎంపికైన విద్యార్థుల ను సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ రామ మోహన్ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి. చిరంజీవి,అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీదేవి మరియు అన్ని విభాగాల అధిపతులు, అధ్యాపకు లు అభినందించారు.

నిత్యావసరాల పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్ టౌన్): ఇటీవల సంభవించిన వరదలకు సర్వం కోల్పోయిన బాధితులకు ఫినోలెక్స్ కంపెనీ ముకుల్ మాధవ్ ఫౌండేషన్ సహకారం తో లక్షా యాభై వేల రూపాయల నిత్యావసర సరుకులను స్పందన సేవా సమితి ద్వారా వరద బాధితులకు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో ఫినోలెక్స్ కంపెనీ ఆంధ్ర,తెలంగాణ ఏరియా మానేజర్లు సంకా శ్రీహరి, ఏ భాస్కర రావు లు పాల్గొన్నారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ కార్పొరేట్ రెస్పాన్స్ బిలిటి లో భాగంగా ఈ రోజు స్పందన సేవా సమితి ఆధ్వర్యంలో అర్హులైన పేదవారికి దీపావళి పండుగ జరుపుకోవాని కోరుతూ ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భముగా స్పందన సేవా సమితి అధ్యక్షులు ఇమ్మానేని కృష్ణ ప్రసాద్ సుమారు రెండు వేల కుటుంబాలకు నిత్యావసరాల సరుకులను పంపిణీ చేయడానికి సహకరించిన ముకుల్ మాధవ్ ఫౌండేషన్ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో లక్ష్మీ దీప్తి ఏజెన్సీ అధినేత సి హెచ్ వీ గణేష్. స్పందన వాకర్స్ కార్యదర్శి డి మురళీ. లీగల్ అడ్వైజర్ కె నరసింహ మూర్తి. టీ డీ పీ మహిళా నాయకురాలు పి.భాగ్యలక్ష్మి. ఆర్ ఎస్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కఠోర ప్రాక్టీస్‌తోనే జీవితంలో రాణింపు

-పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ సదరన్ రీజియన్ జనరల్ మేనేజర్ నాగ మోహనరావు

-నున్నలో రెండు రోజులపాటు జరిగే స్కూల్ గేమ్స్ సైక్లింగ్ టోర్నమెంట్ ప్రారంభం

విశాలాంధ్ర- విజయవాడ స్పోర్ట్స్ : విద్యార్థులు చదువులోనూ, ఆటల్లోనూ, జీవితంలోనూ ఉన్నతస్థాయికి చేరుకోవాలంటే ముఖ్యంగా వారికి కఠోర ప్రాక్టీస్ అవసరమని పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సదరన్ రీజియన్ (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు) సీనియర్ జనరల్ మేనేజర్ కె నాగ మోహనరావు సూచించారు. నిరంతరం సాధన చేయడం ఒక్కటే విజయానికి తొలి చిహ్నమని పేర్కొన్నారు. క్రీడలలో సాధించే విజయాలు, జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకునేందుకు దోహదపడతాయని తెలిపారు. విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, ఉమ్మడి కృష్ణా (కృష్ణా, ఎన్‌టీఆర్ జిల్లాలు), ఆంధ్రప్రదేశ్ యూనిట్‌ల ఆధ్వర్యంలో రెండు రోజులపాటు నిర్వహించే స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల అండర్ - 14, 17, 19 బాల బాలికల సైక్లింగ్ టోర్నమెంట్‌ను పవర్‌గ్రిడ్ సీనియర్ జనరల్ మేనేజర్ నాగమోహనరావు నున్నలోని ఆరు వరుసల జాతీయ రహదారి బైపాస్‌పై శనివారం ప్రారంభించారు. రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాల నుంచి 300 మంది సైక్లిస్టులు, అఫీషియల్స్ ఈ పోటీలలో పాల్గొంటున్నారు. సైక్లింగ్‌లో రెండు కేటగిరిలలో పోటీలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో నాగ మోహనరావు మాట్లాడుతూ, ఎవరికైనా క్రీడలతోనే ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని తెలిపారు. చదువులో భాగంగా ఉన్న క్రీడలను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఉన్నత విద్య, ఉద్యోగవకాశాలలో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయస్థాయిలో సాధించే పతకాలు అదనపు రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తాయని చెప్పారు. ఇటీవల నున్న ప్రాంతంలో రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహిస్తున్న హైస్కూల్ ఉపాధ్యాయ బృందాన్ని ఆయన అభినందించారు. నున్న జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండల జడ్పీటీసీ సభ్యుడు కె సువర్ణరాజు, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) సైక్లింగ్ కోచ్, టోర్నమెంట్ పరిశీలకుడు వీ కనకారావు, మరో పరిశీలకుడు బీ కోటేశ్వరరావు, సైక్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి కె సుగుణరావు, ఎస్ఎంసీ చైర్మన్ జి కుమార్, వైస్ చైర్‌పర్సన్ వీరవనిత గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు గంపా శ్రీనివాసరావు యాదవ్, వల్లూరి శివ, పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు నరెడ్ల సత్యనారాయణరెడ్డి, గుంటక శివశేషిరెడ్డి (బాబు), మాదు శివరామ్ ప్రసాద్ దితరులు పాల్గొన్నారు. సైక్లింగ్ పోటీల నిర్వహణకు ఎన్‌హెచ్ఏఐ అధికారులు, మేఘా ఇంజనీరింగ్ కంపెనీ ప్రతినిధులతోపాటు నున్న రూరల్, కొత్తపేట, ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతోపాటు ఆ రోడ్డులో ట్రాఫిక్‌ను మళ్లించారు.

తొలి రోజు కృష్ణా జిల్లాకు రెండు బంగారు పతకాలు

స్కూల్ గేమ్స్ అంతర్ జిల్లాల సైక్లింగ్ పోటీలలో తొలి రోజున కృష్ణాజిల్లా జట్టు రెండు బంగారు పతకాలు సాధించింది. అండర్ - 14 బాలికల విభాగంలో కృష్ణాజిల్లాకు చెందిన వి వెన్నెల టైమ్ ట్రైల్ విభాగంలో బంగారు పతకం సాధించగా, బాలుర విభాగంలో కె చరణ్ బంగారు పతకాన్ని సాధించాడు. అలాగే ఒక రజతం, ఒక కాంస్య పతకాన్ని కృష్ణా జిల్లా సైక్లిస్టులు కైవసం చేసుకున్నారు.

అండర్ - 14 బాలుర టైమ్ ట్రైల్ : 1. కె చరణ్, పీ అభిరామ్, పి చిన్న అయ్యప్ప, మాస్ స్టార్ట్ : అవినాష్, నారాయణరావు, శివసాయి సిద్దార్ధ రెడ్డి బాలికలు టైమ్ ట్రైల్ : వఞ వెన్నెల, బి హేమలత, పి చైతన్య వేణి, మాస్ స్టార్ట్ : కె మాధురి, జోశిక, ప్రణతి అండర్ - 17 బాలుర టైమ్ ట్రైల్ : వి విఘ్నేష్, జీ మేఘశ్యామ్, వి సాయివర్ధన్ అండర్ - 19 బాలుర టైమ్ ట్రైల్ : ఎస్‌కె మహ్మద్ రఫీ, కె తేజ జశ్వంత్, డి రామ్ చంద్ శ్రీ ఈశ్వర్

గుడ్లవల్లేరు ఫార్మసీ కళాశాల ఇండియన్ ఫార్మాసిటికల్ అసోసియేషన్ స్టూడెంట్ ఫోరం ప్రారంభం

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: స్థానిక గుడ్లవల్లేరు లోని వివి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాసిటికల్ సైన్సెస్ కళాశాలలో ఈరోజు ఇండియన్ ఫార్మాసిటికల్ అసోసియేషన్ స్టూడెంట్స్ ఫోరం వి వి ఐ పి ఎస్ చాప్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇండియన్ ఫార్మాసిటికల్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ టీవీ నారాయణ, గౌరవ అతిథిగా డాక్టర్ ఎస్ విద్యాధర, ఎడిటర్, ఇండియన్ జనరల్ ఫార్మాసిటికల్ సైన్సెస్ మరియు విశిష్ట అతిథులుగా డాక్టర్ ఎం ప్రసాద్ రావు, సెక్రెటరీ, ఆంధ్రప్రదేశ్ ఐ పి ఏ, డాక్టర్ కే వెంకటరమణ సిఐసి సభ్యులు, ఐ పి ఏ, వ్యవహరించారు. ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్దంగా స్వాగత నృత్యం ప్రార్థన గీతం మరియు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ లక్ష్మణరావు మాట్లాడుతూ ఐపీఏ గుడ్లవల్లేరు శాఖ 2018లో ప్రారంభించగా ఈ శాఖ తరపున ఎన్నో కార్యక్రమాలను సదస్సులు నిర్వహిస్తూ వస్తున్నామని ఇప్పుడు ఐపీఏస్ స్టూడెంట్స్ ఫోరం వివిఐపిఎస్ చాప్టర్ ను ఆరంభించామని తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ ఇండియన్ ఫార్మాసిటికల్ అసోసియేషన్ అనేది జాతీయంగా గుర్తించబడిన సంస్థ అని 1939 నుండి ఫార్మసీరంగం అభివృద్ధికి పాటుపడుతూ వస్తుందని తెలిపారు. ఇప్పటి వరకు ఐపిఏ వారివి 22 రాష్ట్ర శాఖలు 60 స్థానిక శాఖలు వ్యవస్థాపించామని తెలిపారు. విద్యార్థుల సమస్యలు పరిష్కరించడానికి వారికి అవగాహన సదస్సులు నిర్వహించడానికి ఐపీఏ స్టూడెంట్స్ ఫోరం ని ఆరంభించామని తెలిపారు. ఐపీఏ స్టూడెంట్స్ ఫోరం 40 మందితో మొదలై 8 వేల మంది విద్యార్థుల దాకా. సభ్యులుగా ఉన్నారని తెలిపారు. ఈ ఫోరం తరపున దేశవ్యాప్తంగా. 40 లక్షల రూపాయలను. విద్యార్థులకు స్కాలర్షిప్ గా అందిస్తున్నామని తెలిపారు. అలాగే దాదాపు 40 ఫార్మసీ పరిశ్రమలతో అనుసంధానమై విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అంతేకాక విద్యార్థులకు క్విజ్ పోటీలు, వక్తృత్వ పోటీలు, సదస్సులు నిర్వహించి విజేతలకి నగదు బహుమతి కూడా అందిస్తున్నామని తెలిపారు. కావున విద్యార్థులంతా ఈ అవకాశాల్ని వినియోగించుకుని విజయవంతమైన ఫార్మసిస్టులుగా నిలవాలని కోరారు. గౌరవ అతిథి మాట్లాడుతూ ఫార్మసిస్టులు ప్రజల ఆరోగ్య సంరక్షణలో ప్రాథమిక పాత్ర వహిస్తారని అలాంటి ఫార్మసిస్టుల నాణ్యత ప్రమాణాలను పెంచడానికి ఫార్మసీ రంగం అభివృద్ధికి ఐపీఏ ఎంతో ప్రాధాన్యత ని ఇస్తుందని తెలిపారు. అనంతరం ఐపీఏ స్టూడెంట్స్ ఫోరం ప్రెసిడెంట్ ఏ వంశీకృష్ణ గుడ్లవల్లేరు స్టూడెంట్ ఫోరమ్ సభ్యులను ప్రకటించారు. వేదిక పెద్దలంతా ఐపీఏ స్టూడెంట్ ఫోరమ్ గుడ్లవల్లేరు లోగోను ఆవిష్కరించారు. చివరిగా అతిథులందరినీ మెమెంటో బహూకరించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐపీఏ గుడ్లవల్లేరు శాఖ ప్రెసిడెంట్ డాక్టర్ పి రవిష, వైస్ ప్రెసిడెంట్ కే పరిమళ, సెక్రటరీ ఏ సాయి దాత్రి, సభ్యులు ఎస్.కె. నాగుల్ మీరావలి, అధ్యాపకులు డాక్టర్ ఎస్ కే అమీనాభి, డాక్టర్ టి. ప్రశాంతి, డాక్టర్ టి. బాలకృష్ణ, బి సత్య శ్రీ తదితరులు పాల్గొన్నారు.